# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

4th ANNIVERSARY CELEBRATIONS




మగువలకు గుడ్‌న్యూస్.. తగ్గుముఖం పట్టిన బంగారం..


CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శనివారం 26 జులై, 2025 | సంపుటి : 04 / సంచిక : 174/ పేజీలు : 8 / వెల : రూ.5/-




రెండు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య...

## ఒప్పందం కుదిరింది

- కింగ్ చార్లెస్‌కు ప్రత్యేక బహుమతి ఇచ్చిన ప్రధాని మోదీ..
- బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ ప్రధాని మోదీకి ఘనస్వాగతం పలికారు
- బ్రిటన్‌లో ప్రధాని మోదీ పర్యటన దిగ్విజయంగా కొనసాగుతోంది
- మోదీ టూర్‌తో ఏపీ ఆక్వా రైతులకు ఎంతో మేలు జరగబోతోంది
- ఆక్వా ఉత్పత్తులపై బ్రిటన్ సుంకాలను తొలగించారు
- చారిత్రత్మక ఫ్రీ ట్రేడ్ డీల్‌పై ప్రధాని మోదీ, కీర్ స్టార్మర్ సంతకాలు చేశారు
- రెండు దేశాల మధ్య బలమైన దౌత్య సంబంధాలకు ఇది నిదర్శనం

బ్రిటన్‌లో ప్రధాని మోదీ పర్యటన దిగ్విజయంగా కొనసాగుతోంది. మోదీ టూర్‌తో ఏపీ ఆక్వా రైతులకు ఎంతో మేలు జరగబోతోంది. ఆక్వా ఉత్పత్తులపై బ్రిటన్ సుంకాలను తొలగించారు. బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ ప్రధాని మోదీకి ఘనస్వాగతం పలికారు. రెండు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది.

2

## మాల్దీవుల పర్యనలో ప్రధాని మోదీ..

### స్వయంగా వచ్చి ఆహ్వానించిన ముయిజ్జు!

- పర్యటనలో భాగంగా మాల్దీవుల 60వ స్వాతంత్ర్యవేడుకలకు ప్రధాని మోదీ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు
- ఈ టూర్‌లో ప్రధాని మోదీ రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక అంశాలపై చర్చలు జరపనున్నారు
- గతంలో భారత్-మాల్దీవుల బంధం బలహీనపడింది..
- చైనా ప్రలోభాలకు లొంగిన మాల్దీవులు-అప్పట్లో తన వైఖరి మార్చుకుంది
- తమ దేశంలో ఉన్న భారత రక్షణబలగాలను ఖాళీ చేయాలని ఆదేశించింది
- భారత్‌తో కలిసి నిర్వహిస్తున్న ప్రాజెక్టులను నిలిపివేయాలని నిర్ణయించింది... భారత్‌తో వాగ్వాదం పెట్టుకుంది
- ఆగ్రహించిన భారతీయులు మాల్దీవులకు వెళ్లేందుకు నిరాకన..దీంతో మాల్దీవుల టూరిజం తగ్గిపోయింది
- తాజాగా ప్రధాని మోదీ మాల్దీవులకు వెళ్లడంతో ఈ పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది

2లో

బ్రిటన్ పర్యటనలో భాగంగా ఆ దేశంతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత, ప్రధాని మోదీ, లండన్ నుంచి మాల్దీవులకు చేరుకున్నారు. రెండు రోజుల పర్యటనలో

## స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంతో...

# భారత్‌కు ప్రయోజనం

**ఇరుదేశాలు చేసుకున్న ఈ ఒప్పందం భారత ఆర్థికవ్యవస్థలోని బహుళ రంగాల అభివృద్ధికి సహాయపడుతుంది**

- ఇతర దేశాలతోనూ భారత్ ఇటువంటి వాణిజ్య ఒప్పందాలు చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది
- అనేక దేశాలు కలిసి పనిచేసే విధానం తగ్గిపోతున్న నేపథ్యంలో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు ఆయా దేశాల ఆర్థికవ్యవస్థకు మేలు చేకూరుస్తాయి
- ఇటువంటి వాణిజ్య ఒప్పందాలు చేసుకోవడానికి భారత్ అమెరికాతో సహా పలు దేశాలతో వాణిజ్య చర్చలు కొనసాగిస్తోంది
- అగ్రరాజ్య ఆర్థికాభివృద్ధికి అమెరికా ఫెడ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ తీసుకుంటున్న చర్యలను సంజయ్ సమర్థించారు
- బ్రిటన్‌కు భారత ఎగుమతుల్లో 99% ఉత్పత్తులపై సుంకాల భారం తగ్గనుంది
- దుస్తులు సహా చాలా వ్యవసాయరంగ, ఆహారశుద్ధి ఉత్పత్తులకు టారిఫ్‌ను లండన్ పూర్తిగా మినహాయించనుంది
- తాజా ఎఫ్‌టీఏతో ఇరుదేశాల్లోనూ పలు రంగాల్లో వేలకొద్దీ ఉద్యోగావకాశాలు రానున్నాయి : ఆర్బీఐ గవర్నర్



బీఎఫ్ఎస్ఐ సమ్మిట్‌లో మాట్లాడుతూ ఆర్‌బీఐ గవర్నర్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇటువంటి వాణిజ్య ఒప్పందాలు చేసుకోవడానికి భారత్ అమెరికాతో సహా పలు దేశాలతో వాణిజ్య చర్చలు కొనసాగిస్తోందని సంజయ్ మల్హోత్రా అన్నారు.

భారత్, బ్రిటన్ చరిత్రాత్మక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరడాన్ని రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ సంజయ్ మల్హోత్రా స్వాగతించారు. ఇరుదేశాలు చేసుకున్న ఈ ఒప్పందం భారత ఆర్థికవ్యవస్థలోని బహుళ రంగాల అభివృద్ధికి సహాయపడు తుందని తెలిపారు. ఇతర దేశాలతోనూ భారత్ ఇటువంటి వాణిజ్య ఒప్పందాలు చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని సూచించారు. అనేక దేశాలు కలిసి పనిచేసే విధానం తగ్గిపోతున్న నేపథ్యంలో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు ఆయా దేశాల ఆర్థికవ్యవస్థకు మేలు చేకూరుస్తాయని అభిప్రాయం వ్యక్తంచేశారు.

అగ్రరాజ్య ఆర్థికాభివృద్ధికి అమెరికా ఫెడ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ తీసుకుంటున్న చర్యలను సంజయ్ సమర్థించారు. ఆయన తన పనిని సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారన్నారు. కాగా పావెల్ నిర్ణయాలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విమర్శిస్తున్న సమయంలో ఫెడరల్ రిజర్వ్ స్వయం ప్రతిపత్తితో పనిచేస్తుండడాన్ని సంజయ్ మల్హోత్రా ప్రశంసించడం గమనార్హం. విదేశీ పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ బ్రిటన్‌ను సందర్శించిన విషయం తెలిసిందే. ఇరుదేశాల మధ్య బంధాలను మరింత పెంచుకునే చర్యల్లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ,

..2వ పేజీలో



## కోనేరు హంపి ప్రతిభ...


# ప్రశంసనీయం

**ఆమె దృఢ సంకల్పం, ప్రతిభ ప్రశంసనీయం, స్ఫూర్తిదాయకం**

- వరల్డ్ కప్ ఫైనల్‌లో అడుగుపెట్టిన తొలి ఇండియన్‌గా ఆమె ఘనత సాధించారు
- హంపి ప్రదర్శన దేశానికి, తెలుగు ప్రజలకు గర్వకారణం
- ఫిడే వరల్డ్ కప్ ఫైనల్‌లో ఆమె విజయం సాధించాలి : సీఎం చంద్రబాబు
- భారత మహిళా గ్రాండ్ మాస్టర్ హంపి ఫైనల్‌కు చేరుకోవడం హర్షణీయం
- శాప్ ఛైర్మన్ రవినాయుడు

**అమరావతి :** భారత చెస్ గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపికి సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. ఫిడే మహిళల చెస్ ప్రపంచకప్ ఫైనల్ చేరుకున్న సందర్భంగా అభినందనలు తెలిపారు. ఆమె దృఢ సంకల్పం, ప్రతిభ ప్రశంసనీయం, స్ఫూర్తిదాయకమన్నారు. భారత మహిళా గ్రాండ్ మాస్టర్ హంపి ఫైనల్‌కు చేరుకోవడం హర్షణీయమని శాప్ ఛైర్మన్ రవినాయుడు అన్నారు. వరల్డ్ కప్ ఫైనల్‌లో

..2వ పేజీలో




ఆహా.! ఎంత చల్లచల్లని

## కబురు..!!

**3 రోజులు ఉరుములతో భారీ వర్షాలు..**

కాస్కోండి... ఇక వానలే వానలు...! రాబోయే రెండ్రోజుల వర్షబీభత్సనానికి.. నిన్నా-ఇవాళ కురిసిన వర్షాలే చిన్న శాంపిల్ అన్న సంకేతాలిచ్చాడు వరుణుడు రాగల 48 గంటలు వెరీ కేర్‌ఫుల్‌గా ఉండాలంటూ వార్నింగ్ బెల్స్ మోగిస్తున్నాడు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. ఓ సారి లుక్కేయండి.

2



ఏపీ, తెలంగాణలో నియోజకవర్గాల పునర్విభజనపై

## పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీంకోర్టు

## ప్రధానిగా నరేంద్ర మోదీ...

# అరుదైన రికార్డ్..!!

**ఇందిరా గాంధీని అధిగమించి!**

చరిత్రలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు

**జులై 25, 2025 నాటికి ఎక్కువ కాలం భారత ప్రధానిగా (4,078 రోజులు) పనిచేసిన రెండో వ్యక్తిగా నిలిచిన మోదీ**

- అత్యధిక కాలం ప్రధానిగా పనిచేసిన తొలి వ్యక్తిగా దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ
- ఆయన తర్వాత ప్రస్తుతం ప్రధాని మోదీ రెండో స్థానంలో నిలిచారు
- స్వతంత్ర భారతదేశంలో జన్మించిన తొలి ప్రధానమంత్రి అయిన 74 ఏళ్ల మోదీ
- గత ఏడాది జూన్‌లో వరుసగా మూడోసారి ప్రధాన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు
- మే 26, 2014న తొలిసారి అత్యున్నత పదవిలోకి అడుగుపెట్టిన బిజెపి నాయకుడు
- కాంగ్రెసేతర పార్టీ నుండి ఎక్కువ కాలం ప్రధానమంత్రిగా పనిచేసిన వ్యక్తి కూడా నరేంద్ర మోదీ

**అత్యధిక కాలం ప్రధానిగా పనిచేసిన తొలి వ్యక్తిగా నెహ్రూ!**

**వరుసగా 3సార్లు ప్రధాని అయిన కాంగ్రెసేతర నేత!**

**2014 నుంచి వరుసగా 3 సార్లు అధికారంలోకి బీజేపీ...**



భారత రాజకీయాల్లో ప్రధాని నరేంద్ర మోదీ మరో అరుదైన ఘనత సాధించారు. చరిత్రలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. జులై 25, 2025 నాటికి ఎక్కువ కాలం భారత ప్రధానిగా ( 4,078 రోజులు) పనిచేసిన రెండో వ్యక్తిగా ఆయన నిలిచారు. గతంలో 1964 నుంచి 1977 మధ్య నిరంతరాయంగా దేశాన్ని అత్యధిక కాలం పాలించిన ప్రధానిగా దివంగత ఇందిరా గాంధీ పేరిట ఉన్న రికార్డును ఆయన అధిగమించారు. అత్యధిక కాలం ప్రధానిగా పనిచేసిన తొలి వ్యక్తిగా దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నిలవగా, ఆయన తర్వాత ప్రస్తుతం ప్రధాని మోదీ రెండో స్థానంలో నిలిచారు. స్వతంత్ర భారతదేశంలో జన్మించిన తొలి ప్రధానమంత్రి అయిన 74 ఏళ్ల మోదీ, గత ఏడాది జూన్‌లో వరుసగా మూడోసారి ప్రధాన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. మే 26, 2014న తొలిసారి అత్యున్నత పదవిలోకి అడుగుపెట్టిన భారతీయ జనతా పార్టీ (బిజెపి) నాయకుడు, కాంగ్రెసేతర పార్టీ నుండి ఎక్కువ కాలం ప్రధానమంత్రిగా పనిచేసిన

..2వ పేజీలో

భారత రాజకీయాల్లో ప్రధాని నరేంద్ర మోదీ మరో అరుదైన ఘనత సాధించారు. నిరంతరాయంగా దేశాన్ని అత్యధిక కాలం పాలించిన ప్రధానిగా ఇందిరా గాంధీ పేరిట ఉన్న రికార్డును నరేంద్ర మోదీ అధిగమించారు. జులై 25, 2025 నాటికి ఎక్కువ కాలం భారత ప్రధానిగా ( 4,078 రోజులు) పనిచేసిన రెండో వ్యక్తిగా ఆయన నిలిచారు. జనవరి 24, 1966 నుండి మార్చి 24, 1977 వరకు వరుసగా 4,077 రోజులు ఇందిరా గాంధీ ప్రధానిగా పనిచేయగా.. 4,078 రోజులు ప్రధానిగా పనిచేసిన మోదీ ఆ రికార్డును అధిగమించారు.

సూర్య



# ప్రధానిగా నరేంద్ర మోదీ అరుదైన రికార్డ్..!!

(మొదటిపేజీ తరువాయి) వ్యక్తి కూడా నరేంద్ర మోదీ నిలిచారు.

**ఇందిరా గాంధీని అధిగమించిన ప్రధాని మోదీ!..** జూలై 25న శుక్రవారంతో ప్రధాని మోదీ వరుసగా మూడు పర్యాయాలు 4,078 రోజుల పదవి కాలాన్ని పూర్తి చేసుకున్నారు. దీంతో ఆయన భారతదేశంలో వరుసగా అత్యధిక కాలం ప్రధానమంత్రిగా పనిచేసిన రెండో వ్యక్తిగా నిలిచారు. జనవరి 24, 1966 నుండి మార్చి 24, 1977 వరకు వరుసగా 4,077 రోజులు ప్రధానమంత్రిగా ఉన్న ఇందిరా గాంధీని అధిగమించి ప్రధాని మోదీ రెండో స్థానంలోకి వచ్చారు.

**అత్యధిక కాలం ప్రధానిగా పనిచేసిన తొలి వ్యక్తిగా నెహ్రూ!..** ఇందిరా గాంధీ జనవరి 14, 1980 నుండి అక్టోబర్ 31, 1984న ఆమె హత్యకు గురయ్యే వరకు ప్రధానమంత్రిగా కూడా పనిచేశారు. ఆమె తండ్రి జవహర్‌లాల్ నెహ్రూ ఆగస్టు 15, 1947 నుండి మే 27, 1964 వరకు 16 సంవత్సరాల 286 రోజులు ప్రధానిగా పనిచేసి, భారతదేశానికి అత్యధిక కాలం ప్రధానమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా నిలిచారు.

**వరుసగా 3సార్లు ప్రధాని అయిన కాంగ్రెసేతర నేత!...** ప్రధానమంత్రి కాకముందు, 2001 నుండి 2014 వరకు అత్యధిక కాలం గుజరాత్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కూడా



ప్రధాని మోదీ పనిచేశారు. ఆ తర్వాత దేశానికి ప్రధాని అయ్యారు. అయితే ప్రధానమంత్రిగా రెండు పదవీకాలాలను పూర్తి చేసుకొని వరుసగా మూడోసారి కూడా ప్రధానిగా ఎన్నికైన మొదటి ఏకైక కాంగ్రెసేతర ప్రధానమంత్రిగా కూడా నరేంద్ర మోదీ నిలిచారు. అంతేకాకుండా లోక్‌సభ ఎన్నికల్లో సొంతంగా మెజారిటీ సాధించిన మొదటి కాంగ్రెసేతర నాయకుడు కూడా నరేంద్ర మోదీనే!

**2014 నుంచి వరుసగా 3 సార్లు అధికారంలోకి బీజేపీ...** తొలిసారిగా 2014లో 272 సీట్లతో భారీ మెజారిటీతో బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చింది. అప్పుడు మోదీ బీజేపీ ప్రధానమంత్రి అభ్యర్థిగా ఉన్నారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో 543 లోక్‌సభ స్థానాల్లో 303 గెలుచుకుని బీజేపీ తన సంఖ్యను మరింత మెరుగుపరుచుకుంది. అయితే 2024లో జరిగిన ఎన్నికల్లో బీజేపీ సగం స్థానాలను కోల్పోయినప్పటికీ NDA భాగస్వాముల మద్దతుతో వరుసగా మూడవసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది దీంతో నరేంద్ర మోదీ మరోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు.

## కోనేరు హంపి ప్రతిభ ప్రశంసనీయం

(మొదటిపేజీ తరువాయి) అడుగుపెట్టిన తొలి ఇండియన్‌గా ఆమె ఘనత సాధించారన్నారు. హంపి ప్రదర్శన దేశానికి, తెలుగు ప్రజలకు గర్వకారణమని పేర్కొన్నారు. ఫిడే వరల్డ్ కప్ ఫైనల్‌లో ఆమె విజయం సాధించాలని ఆకాంక్షించారు.

## స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంతో... భారత్‌కు ప్రయోజనం

(మొదటిపేజీ తరువాయి) బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌ల సమక్షంలో ఇరుదేశాల వాణిజ్య మంత్రులు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకాలు చేశారు. దీంతో ఇరుదేశాల ఉత్పత్తులకు పరస్పర మార్కెట్ ప్రవేశం సులభతరం కానుంది. బ్రిటన్‌కు భారత ఎగుమతుల్లో 99% ఉత్పత్తులపై సుంకాల భారం తగ్గనుంది. దుస్తులు సహా చాలా వ్యవసాయరంగ, ఆహారశుద్ధి ఉత్పత్తులకు టారిఫ్‌ను లండన్ పూర్తిగా మినహాయించనుంది. బ్రిటన్(యూకే) నుంచి దిగుమతయ్యే స్కాచ్ విస్కీ, జిన్‌లపై సుంకాన్ని మన దేశం సగానికి తగ్గించనుంది. తాజా ఎఫ్‌టీఏతో ఇరుదేశాల్లోనూ పలు రంగాల్లో వేలకొద్దీ ఉద్యోగావకాశాలు రానున్నాయి.

## మాల్దీవుల పర్యనలో ప్రధాని మోదీ..

భాగంగా శుక్రవారం ఆ దేశంలో ల్యాండ్ అయిన ప్రధాని మోదీకి ఆదేశ అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు, విదేశాంగ, రక్షణ, ఆర్థిక, హోంశాఖ మంత్రులు ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా మాల్దీవుల 60వ స్వాతంత్ర్యవేడుకలకు



ప్రధాని మోదీ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. ఈ టూర్‌లో ప్రధాని మోదీ రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక అంశాలపై చర్చలు జరపనున్నారు.

**గతంలో భారత్‌తో వివాదం..** ఇదిలా ఉండగా గతంలో భారత్-మాల్దీవుల బంధం బలహీనపడింది. చైనా ప్రలోభాలకు లొంగిన మాల్దీవులు- అప్పట్లో తన వైఖరి మార్చుకుంది. తమ దేశంలో ఉన్న భారత రక్షణబలగాలను భారీ చేయాలని ఆదేశించింది. అంతేకాకుండా భారత్‌తో కలిసి నిర్వహిస్తున్న ప్రాజెక్టులను నిలిపివేయాలని నిర్ణయించింది. భారత్‌తో వాగ్వాదం పెట్టుకుంది. దీంతో ఆగ్రహించిన భారతీయులు మాల్దీవులకు వెళ్లేందుకు నిరాకరించారు. దీంతో మాల్దీవుల టూరిజం భారీగా తగ్గిపోయింది. ఈ క్రమంలో తన నిర్ణయాల ప్రభావం ఎలా ఉందనేది మయిజ్జుకు త్వరగానే అర్థమైంది. దాంతో భారత్‌తో సంబంధాలను మెరుగు పర్చుకోవడానికి అతని ముందుకొచ్చారు. ఇందులో భాగంగానే గతేదాది భారత్ పర్యటనకు వచ్చిన మయిజ్జు.. మోదీని మాల్దీవుల పర్యటనకు ఆహ్వానించారు. కాగా తాజాగా ప్రధాని మోదీ మాల్దీవులకు వెళ్లడంతో ఈ పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది.

### ఏపీ, తెలంగాణలో నియోజకవర్గాల పునర్విభజనపై
## పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీంకోర్టు

**ఢిల్లీ:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో నియోజకవర్గాల పునర్విభజనపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. 2022లో ప్రొఫెసర్ పురుషోత్తంరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్‌సింగ్ ధర్మాసనం తుది ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం నియోజకవర్గాల పెంపు ప్రతిపాదనకు ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. జమ్ముకశ్మీర్‌లో పునర్విభజన చేసే సమయంలో ఏపీ విభజన చట్టాన్ని పక్కన పెట్టి రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించారని పేర్కొన్నారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ.. 170(3) అధికరణం ప్రకారం ఏపీ విభజన చట్టంలో సెక్షన్ 26కి పరిమితి ఉందని తెలిపింది. 2026లో మొదటి జన గణన తర్వాత మాత్రమే డీలిమిటేషన్ నిర్వహిస్తామని చట్టంలో స్పష్టంగా చెప్పారని పేర్కొంది. ఇలాంటి వ్యాజ్యాన్ని అనుమతించడం వల్ల ఇతర రాష్ట్రాల్లో కూడా నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలన్న వ్యాజ్యాలు వరదల్లా వస్తాయని, గేట్లు తెరిచినట్లు అవుతుందని ధర్మాసనం అభిప్రాయపడింది. కేంద్ర పాలిత ప్రాంతాలతో పోల్చినప్పుడు రాష్ట్రాలలో డీలిమిటేషన్‌కు సంబంధించిన నిబంధనలు భిన్నంగా ఉంటాయని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. జమ్మూకశ్మీర్‌పై ప్రత్యేక దృష్టి సారించారన్న పిటిషనర్ వాదనను న్యాయస్థానం తిరస్కరించింది. జమ్మూకశ్మీర్ కోసం జారీ చేసిన నియోజకవర్గాల పునర్విభజన నోటిఫికేషన్ నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణను మినహాయించడం.. ఏకపక్షం, వివక్ష కాదని స్పష్టం చెప్తూ పురుషోత్తం రెడ్డి పిటిషన్ సుప్రీంకోర్టు కొట్టివేసింది.

## మగువలకు గుడ్‌న్యూస్.. తగ్గుముఖం పట్టిన బంగారం..

శుక్రవారం వేళ మహిళలకు శుభవార్త అందింది. మగువలకు ప్రియమైన బంగారం ధరల్లో భారీగా తగ్గుదల కనిపించింది. ఇవాళ 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారంపై రూ. 1370 తగ్గగా, 22 క్యారెట్ల బంగారం ధరపై రూ. 1260 తగ్గింది. దీంతో ప్రస్తుతం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,00,960లు కాగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.92,540ల వద్ద కొనసాగుతోంది.



మన దేశంలో బంగారానికి ఉన్న డిమాండ్ మరే ఇతర లోహానికి లేదని చెప్పాలి. అందుకే చాలా మంది గోల్డ్ మీద ఇన్వెస్ట్ చేసేందుకు ముందుకు వస్తుంటారు. అంతేకాదు..ఆడ, మగ అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరికీ పసిడి మీద మక్కువే. ఒంటి నిండా బంగారం వేసుకోవాలని ఆశపడుతుంటారు చాలా మంది. మార్కెట్ ఒడిదుడుకులు, బంగారంపై ప్రజల్లో ఉన్న డిమాండ్ మేరకు గోల్డ్ రేట్స్ స్థిరంగా ఉండదు.. ఎప్పటికప్పుడూ మారుతూనే ఉంటాయి. గత కొంతకాలంగా బంగారం ధరల్లో విచిత్రమైన మార్పులు కనిపిస్తున్నాయి. గడిచిన కొన్ని రోజులుగా ఆకాశమే హద్దుగా దూసుకుపోయిన బంగారం ధరలు జులై 24,25తేదీల్లో తగ్గుముఖం పట్టాయి. ప్రస్తుతం గోల్డ్ ధర ఎలా ఉందంటే. హైదరాబాద్ సహా దేశంలోని ప్రధాన నగరాలు, పట్టణాల్లో ఇవాళ్టి బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం. భారతదేశం–ఈరోజు 24 క్యారెట్ల బంగారం ధర 10గ్రాములు రూ. 1,00,960లు కాగా, 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములు రూ. 92,540లుగా ఉంది.

## ఆహా.! ఎంత చల్లచల్లని కబురు..!!

**3 రోజులు ఉరుములతో భారీ వర్షాలు..**

**కాస్కోండి... ఇక వానలే వానలు...! రాబోయే రెండ్రోజుల వర్షబీభత్సానికి.. నిన్నా-ఇవాళ కురిసిన వర్షాలే చిన్న శాంపిల్ అన్న సంకేతాలిచ్చాడు వరుణుడు రాగల 48 గంటలు వెరీ కేర్‌ఫుల్‌గా ఉండాలంటూ వార్నింగ్ బెల్స్ మోగిస్తున్నాడు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. ఓ సారి లుక్కేయండి.**

వాయువ్య బంగాళాఖాతం దాని ఆనుకుని ఉన్న పశ్చిమ బెంగాల్ తీరప్రాంతాలు, బంగ్లాదేశ్ ప్రాంతాలలో ఏర్పడిన వాయుగుండం గత 3 గంటల్లో గంటకు 13 కి.మీ



వేగంతో పశ్చిమ-వాయువ్య దిశగా కదిలి, 0730-0830 గంటల మధ్య పశ్చిమ బెంగాల్ దాని ఆనుకుని ఉన్న బంగ్లాదేశ్ తీరాలను దాటింది. ఈరోజు జూలై 25న 0830 గంటల సమయానికి పశ్చిమ బెంగాల్ తీరప్రాంతం, వాయువ్య బంగాళాఖాతం దాని ఆనుకుని ఉన్న ప్రాంతాలపై దాదాపుగా 21.7°ఉత్తర అక్షాంశం, 88.8°తూర్పు రేఖాంశంల దగ్గర కేంద్రీకృతమై ఉంది. ఖేపుపారా (బంగ్లాదేశ్)కి పశ్చిమ-నైరుతి దిశలో 150 కి.మీ.. కానింగ్ (పశ్చిమ బెంగాల్)కి దక్షిణ–ఆగ్నేయంగా 60 కి.మీ., సాగర్ ద్వీపానికి (పశ్చిమ బెంగాల్)కి తూర్పున 80 కి.మీ. కోల్‌కతా (పశ్చిమ బెంగాల్)కి దక్షిణ–ఆగ్నేయంగా 100 కి.మీ. దూరంలో ఉంది. ఇది రాబోయే 24 గంటల్లో గంగా నది పశ్చిమ బెంగాల్ దాని ఆనుకుని ఉన్న ఉత్తర ఒడిశా, జార్ఖండ్ మీదుగా పశ్చిమ-వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉంది. ద్రోణి ఇప్పుడు హర్యానా, దాని పరిసర ప్రాంతాల మీదుగా ఉపరితల ఆవర్తనం నుండి ఉత్తరప్రదేశ్, ఈశాన్య మధ్యప్రదేశ్, ఉత్తర ఛత్తీస్‌గఢ్, దక్షిణ జార్ఖండ్, ఉత్తర ఒడిశా మీదుగా వాయుగుండం కేంద్రం వరకు సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మీ ఎత్తు వరకు విస్తరించి కొనసాగుతుంది. ఛత్తీస్‌గఢ్‌కు ఆనుకుని ఉన్న ఒడిశా అంతర్గత ప్రాంతాల మీదుగల ఉపరితల ఆవర్తనం ఇప్పుడు ఉత్తర ఛత్తీస్‌గఢ్, పరిసర ప్రాంతాలలో సగటు సముద్ర మట్టానికి 4.5 %to% 5.8 కి.మీ మధ్య ఎత్తులో ఉంది. ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణములో నైరుతి పశ్చిమ గాలులు వీస్తున్నాయి. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు..

**ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ & యానాం :- ఈరోజు :-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు చాలా చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది . ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన గాలులు గంటకు 40-50 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది.

**రేపు :-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది . ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన గాలులు గంటకు 40-50 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది.

**ఎల్లుండి:-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది

**దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ :-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది . ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన గాలులు గంటకు 40-50 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది.

**రేపు, ఎల్లుండి:-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది

**రాయలసీమ :- ఈరోజు, రేపు :-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది

**ఎల్లుండి :-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది

## తిరుపతి శివాలయంలో కళ్లు తెరిచిన శివలింగం..

**పరమేశ్వరుడి మహత్యమేనంటూ..**

**టెంపుల్ సిటీ తిరుపతిలో నిన్న రాత్రి నుంచి ఒక పెద్ద చర్చ నడుస్తుంది. శివలింగం కళ్ళు తెరిచిందని విస్తృత ప్రచారం జరుగుతుంది. జనం కూడా పెద్ద ఎత్తున చూసేందుకు ఎగబడగా సోషల్ మీడియాలో ఈ వ్యవహారం వైరల్ గా మారింది.**




తిరుపతిలో అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. స్థానిక శివాలయంలోని శివలింగం కళ్ళు తెరిచింది. ఈ వార్త తెలిసి స్థానికులంతా పెద్ద ఎత్తున ఆలయానికి పోటెత్తారు. కళ్లు తెరిచిన పరమశివుని దర్శించుకునేందుకు భక్తులు పోటీపడ్డారు. కొందరు ఆ అద్భుత దృశ్యాన్ని తమ మొబైల్స్‌లో రికార్డు చేశారు. ప్రస్తుతం ఈ ఘటన నెట్టింట వైరల్ అవుతోంది. దేవుని మహిమ అంటూ నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు. టెంపుల్ సిటీ తిరుపతిలో గురువారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. టి ఆర్ మహల్ ఎదురుగా ఉన్న గాంధీ పురంలో రామలింగేశ్వర ఆలయం ఉంది. ప్రతిరోజూ భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. రోజులాగే గురువారం కూడా భక్తులు ఆలయానికి చేరుకుని పూజలు నిర్వహించారు. ఈ క్రమంలో రాత్రి 8:30 గంటల సమయంలో శివలింగంపై కళ్ళు ఏర్పడినట్లు గుర్తించారు. ఇంకేముంది ఈ వార్త క్షణాల్లో ఆ ప్రాంతమంతా వ్యాపించింది. ఈ అద్భుత దృశ్యం వీక్షించేందుకు భక్తులు ఆలయానికి పోటెత్తారు. అర్ధరాత్రి వరకూ భక్తులు ఆలయంలోనే స్వామివారిని చూస్తూ పూజలు చేస్తుండిపోయారు. శివలింగం కళ్ళు తెరిచినట్లు తాము గుర్తించామని భక్తులు చెబుతున్నారు. ఈ క్రమంలో టీఆర్ మహల్ వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మరోవైపు శివలింగంపై హఠాత్తుగా ఏర్పడిన కళ్ల దృశ్యాలను సోషల్ మీడియాలో తెగ వైరల్ చేస్తున్నారు. శ్రావణమాసం శుభవేళ ఇదంతా పరమేశ్వరుని మహత్యమే అంటున్నారు.

# కింగ్ చార్లెస్‌కు ప్రత్యేక బహుమతి ఇచ్చిన ప్రధాని మోదీ..

**బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ ప్రధాని మోదీకి ఘనస్వాగతం పలికారు**
**బ్రిటన్‌లో ప్రధాని మోదీ పర్యటన దిగ్విజయంగా కొనసాగుతోంది**
**మోదీ టూర్‌తో ఏపీ ఆక్వా రైతులకు ఎంతో మేలు జరగబోతోంది**
**ఆక్వా ఉత్పత్తులపై బ్రిటన్ సుంకాలను తొలగించారు**
**రెండు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది**
**చారిత్రాత్మక ఫ్రీ ట్రేడ్ డీల్‌పై ప్రధాని మోదీ, కీర్ స్టార్మర్ సంతకాలు చేశారు**
**రెండు దేశాల మధ్య బలమైన దౌత్య సంబంధాలకు ఇది నిదర్శనం**

బ్రిటన్‌లో ప్రధాని మోదీ పర్యటన దిగ్విజయంగా కొనసాగుతోంది. మోదీ టూర్‌తో ఏపీ ఆక్వా రైతులకు ఎంతో మేలు జరగబోతోంది. ఆక్వా ఉత్పత్తులపై బ్రిటన్ సుంకాలను తొలగించారు. బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ ప్రధాని మోదీకి ఘనస్వాగతం పలికారు. రెండు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది.

బ్రిటన్‌లో ప్రధాని మోదీ పర్యటన దిగ్విజయంగా కొనసాగుతోంది. మోదీ టూర్‌తో ఏపీ ఆక్వా రైతులకు ఎంతో మేలు జరగబోతోంది. ఆక్వా ఉత్పత్తులపై బ్రిటన్ సుంకాలను తొలగించారు. బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ ప్రధాని మోదీకి ఘనస్వాగతం పలికారు. రెండు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది. చారిత్రాత్మక ఫ్రీ ట్రేడ్ డీల్‌పై ప్రధాని మోదీ, కీర్ స్టార్మర్ సంతకాలు చేశారు. దీనిపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. రెండు దేశాల మధ్య బలమైన దౌత్య సంబంధాలకు ఇది నిదర్శనమన్నారు. ఇదిలా ఉంటే.. గురువారం రెండు దేశాల మధ్య జరిగిన ట్రేడ్ డీల్ అనంతరం యూకేలోని సాండ్రింగ్‌హామ్ హౌస్‌లో కింగ్ చార్లెస్-3ని కలిశారు ప్రధాని మోదీ. వీరిరువురి సమావేశం రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసే దిశగా జరిగింది. ఇదే విషయాన్ని బ్రిటిష్ రాయల్ ఫ్యామిలీ ట్విట్టర్‌లో పోస్ట్ చేసింది. కింగ్ చార్లెస్‌తో జరిగిన సమావేశంలో ప్రధాని మోదీ ఓ బహుమతిని అందించినట్లుగా పేర్కొంది. కింగ్ చార్లెస్‌కు ప్రధాని మోదీ ఓ



మొక్కను బహుకరించారు. "ఏక్ పెడ్ మా కే నామ్"లో భాగంగా ప్రధాని మోదీ ఈ బహుమతిని కింగ్ చార్లెస్‌కు అందించారు.. ప్రతీ వ్యక్తి తమ తల్లుల గౌరవార్థం ఓ మొక్కను నాటమని ఈ క్యాంపెయిన్ ప్రోత్సహిస్తుంది. కింగ్ చార్లెస్‌కు ప్రధాని మోదీ బహుమతిగా ఇచ్చిన మొక్కను సోనోమా డోవ్ ట్రీ అని పిలుస్తారు. ఈ మొక్కలు కేవలం అలంకారానికి మాత్రం ఉపయోగపడతాయి. ఇది పూర్తిగా చెట్టు అవ్వడానికి సుమారు రెండు దశాబ్దాల సమయం పడుతుందని జాతీయ కథనాలు పేర్కొన్నాయి. ఇక రెండు దేశాల మధ్య ట్రేడ్ డీల్ విషయానికొస్తే.. బ్రిటన్‌తో చారిత్మాత్మక వాణిజ్య ఒప్పందంపై భారత్ సంతకాలు చేసింది. ఇండో-బ్రిటన్ ట్రేడ్ డీల్‌తో ఏపీతో సహా వివిధ రాష్ట్రాలకు చెందిన ఆక్వా రైతులకు ఎంతో మేలు జరగబోతోంది. బ్రిటన్ నుంచి దిగుమతి చేసుకునే దుస్తులు , లగ్జరీ కార్లు , విస్కీ ధరలు తగ్గబోతున్నాయి. 2030 నాటికి రెండు దేశాల మధ్య వాణిజ్య 120 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా. ఈ డీల్‌తో రైతులకు ఎక్కువ లబ్ది చేకూరే అవకాశముంది. భారత వ్యవసాయ ఉత్పత్తులకు బ్రిటన్ సుంకాలను తొలగించింది. ఫిషరీస్ రంగంలో కూడా ఒప్పందం కుదిరింది. ఏపీ , ఒడిశా , కేరళ , తమిళనాడు లాంటి రాష్ట్రాలకు ఈ డీల్‌తో చాలా మేలు జరగనుంది. బ్రిటన్ నుంచి దిగుమతి అయ్యే లగ్జరీ కార్లు , విస్కీ ధరలు తగ్గబోతున్నాయి. బ్రిటన్‌తో వాణిజ్య ఒప్పందంతో భారతీయ రైతులకు చాలా మేలు జరుగుతుందన్నారు ప్రధాని మోదీ. ఎన్నో ఏళ్ల శ్రమకు ఫలితం దక్కిందన్నారు. రెండు దేశాల్లో పెట్టుబడులు పెరుగుతాయన్నారు. యంగ్ క్రికెటర్లతో మమేకమయ్యారు మోదీ. క్రికెట్ ఒక క్రీడ మాత్రమే కాదని జీవిత విధానమన్నారు. పహల్గామ్ దాడిని ఖండించినందుకు బ్రిటన్ ప్రభుత్వానికి మోదీ కృతజ్ఞతలు తెలిపారు. రెండు రోజుల పాటు బ్రిటన్‌లో మోదీ పర్యటన కొనసాగుతుంది. తరువాత మాల్దీవుల పర్యటనకు వెళ్లారు మోదీ.

# కర్నాటక హోమ్ శాఖ మంత్రికి ఆహ్వానం

**మంత్రాలయం జూలై 25 సూర్య న్యూస్:** ప్రసిద్ధి పుణ్య క్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి 354 వ ఆరాధన ఉత్సవాల కు కర్నాటక రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి



పరమేశ్వర్ కు ఆహ్వాన పత్రిక ను శుక్రవారం అందజేశారు. ముందు గా శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదీంద్ర తీర్థులు ఆదేశాల మేరకు అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహ స్వామి వెళ్లి హోమ్ శాఖ మంత్రి కి ఆరాధన ఉత్సవాల ఆహ్వాన పత్రిక ను అందజేసి మీరు శ్రీ రాఘవేంద్ర స్వామి 354వ సప్తరాత్రోత్సవాల ఉత్సవాలు ఆగస్టు 08 నుండి 14 వరకు శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదీంద్ర తీర్థుల ఆధ్వర్యంలో మంత్రాలయం లో జరుగనున్న సప్తరాత్రోత్సవాలకు ముఖ్య అతిథిగా రావాలని కోరారు.

# కర్నూలు జిల్లా కలెక్టర్‌కు ఆహ్వానం

**మంత్రాలయం జూలై 25 సూర్య న్యూస్:** ప్రసిద్ధి పుణ్య క్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి 354 వ ఆరాధన ఉత్సవాల సందర్భంగా కర్నూలు జిల్లా కలెక్టర్



రంజిత్ బాషా కు ఆహ్వాన పత్రిక ను శ్రీ మఠం అధికారులు శుక్రవారం అందజేశారు. ముందుగా శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదీంద్ర తీర్థులు ఆదేశాల మేరకు అసిస్టెంట్ అడ్మినిస్ట్రేషన్ అధికారి ఎల్. మాధవ శెట్టి, మేనేజర్ ఎస్. కె. శ్రీనివాస రావు, సూపరిండెంట్ అనంత పురాణిక్ తో కలసి కలెక్టర్ కార్యాలయంలో ఆహ్వాన పత్రిక ను జిల్లా కలెక్టర్ కు అందజేసి మీరు శ్రీ రాఘవేంద్ర స్వామి 354వ సప్తరాత్రోత్సవాల ఉత్సవాలు ఆగస్టు 08 నుండి 14 వరకు శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదీంద్ర తీర్థుల ఆధ్వర్యంలో మంత్రాలయం లో జరుగనున్న సప్తరాత్రోత్సవాలకు హాజరు కావాలని కోరారు.

# అందరి కోరికలు తీర్చే ఆదిపరాశక్తి

**పామిడి జులై 25 సూర్య న్యూస్ :** శ్రావణ శుక్రవారం మొదటి వారం కావడంతో మహిళలు ప్రత్యేకంగా అమ్మవారి దేవాలయాలు దర్శిస్తూ ఉంటారు అందులో భాగంగానే



పామిడి మండలం గజారంపల్లి గ్రామంలో వెలసినటువంటి సుంకలమ్మ దేవాలయంలో ప్రత్యేకంగా పూజలు అభిషేకాలు అర్చనలు చేశారు.అనంతరం ఆలయ ప్రధాన అర్చకుడు సుధాకర్ స్వామి మాట్లాడుతూ ఇక్కడ ఉన్నటువంటి అమ్మవారిని దర్శించుకునేందుకు ఆంధ్ర తెలంగాణ తమిళనాడు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తాదులు వస్తూ ఉంటారు బక్తాదులు దాతలు సహకారంతోనే ఆలయం నిర్మించామ న్నారు ఎందుకంటే ఎన్నో సంవత్సరాల నుండి ఈ ఆలయం నిర్మించాలని కోరిక ఉండేది ఇప్పుడు భక్తుల కోరిక మేరకు ఆలయ నిర్మించాము గతంలో మాదిరిగాను ఇప్పుడు కూడా పూజలు చేస్తూ ఉంటామని తెలియజేశారు.

# ఐదో రోజు బిక్షాటన

**పార్వతీపురం జూలై 25 సూర్య న్యూస్ :** ఆదివాసీ ఆరోగ్యం సిబ్బంది నియామకం జరిగే వరకు పోరాటం చేస్తామని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి



పాలక రంజిత్ కుమార్ అన్నారు.పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జరుగుతున్న నిరసన దీక్షలు శుక్రవారం ఐదో రోజు సందర్భంగా భిక్షాటన కార్యక్ర మం నిర్వహించారు.ఈ సంద ర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ గిరిజన మంత్రివర్యులు సంధ్యా రాణి ఇచ్చిన మాట ప్రకారం గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో, వసతి గృహాల్లో ప్రభుత్వం ఏ ఎన్ ఎమ్ లను నియమించాలని డిమాండ్ చేసారు.జిల్లా అధికారులు కూడా సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలనీ డిమాండ్ చేసారు.గిరిజన విద్యార్థుల ప్రాణాలు పోతున్న ఇంత నిర్లక్ష్యం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేసారు.గత ప్రభుత్వం చేసిన పనే ఈ ప్రభుత్వం చేయడం సరైంది కాదని అన్నారు.గిరిజన సంక్షేమ సంఘం నాయకులు గణేష్, చందు, నాగార్జున,గతంలో పనిచేసిన ఆదివాసీ ఆరోగ్యం సిబ్బంది గౌరిశ్వరి, అమల, సుజాత, అరుణ కుమారి, జ్యోతి, రజిని, కామేశ్వరి, సుజాత, స్వర్ణ లత, తదితరులు పాల్గొన్నారు.

## బికమ్మపల్లి గ్రామంలో...

# పొలం పిలుస్తుంది కార్యక్రమం

**రైల్వే కోడూరు జులై 25 సూర్య న్యూస్:** ఓబులవారిపల్లి మండలం బి కమ్మపల్లె గ్రామపంచాయతీలో పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయ మండల అధికారి ఏవో





బి మల్లిక నిర్వహించడం జరిగినది డ్రోన్ 80 శాతం సబ్సిడీ ఇస్తున్నట్లు కావాల్సిన రైతులకు వ్యవసాయ అధికారిని సంప్రదించాలని తెలియజేస్తున్నాము డ్రోన్ ద్వారా జీవన ఎరువులు పురుగు మందులు ద్రవరూపంలో ఉన్న ఎరువులు తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో చేసుకోవచ్చని తెలిపారు ప్రస్తుతం తరుణంలో ఎరువులు వాడకం తగ్గించి నానో యూరియా నానో డి ఏ పి నానో పొటాష్ మరియు నానో జింక్ మొదలైనవి వాడటం వలన ఎక్కువ ప్రభావితంగా పనిచేస్తాయని రైతులకు పెట్టు బడి ఖర్చుకు దిగుబడి ఎక్కువ పొందవచ్చునని తెలిపారు మరియు రైతు సోదరులకు సమాచారం హక్కు చట్టం 2005 పైన అవగాహన కార్యక్రమాన్ని మంగంపేట రైతు సేవా కేంద్రం నందు నిర్వహించడం జరిగినది రైతులకు తగినంత యూరియా రైతు సేవా కేంద్రం ద్వారా పంపిణీ చేస్తున్నామని కావాల్సినంత యూరియా ఒక్కొక్కరికి రెండు నుంచి మూడు బస్తాలు ఇవ్వాలని సిబ్బందికి తెలియజేయడం జరిగినది. మండలంలో ఉన్న రైతు సేవా కేంద్రం ద్వారా యూరియా పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రంలో సిబ్బంది రామంజి త్రివేణి మధు బుల్లయ్య పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలుపుకున్న కూటమి ప్రభుత్వం

## నందమూరి తారకరామారావు, చంద్రబాబు చిత్రపటాలకు పాలాభిషేకం

**పామిడి జులై 25 సూర్య న్యూస్:** ఎన్నికల హామీలో కూటమి ప్రభుత్వం చేసిన వాగ్దానాలను దశలవారీగా పూర్తి చేస్తున్నారు అందులో భాగంగానే ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నూర్ భాషా దూదేకుల సంఘం ఫెడరేషన్ ఏర్పాటు చేస్తామని చేసి చూపించిన కూటమి ప్రభుత్వం అందులో భాగంగానే శుక్రవారం గుంతకల్లు నియోజకవర్గం శాసనస భ్యులు గుమ్మనూరు జయరాం, పామిడి మండలం ఇంచార్జ్ ఈశ్వర్ ఆదేశాల మేరకు మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీరా ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు మరియు చంద్రబాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ భూతము ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు ఎందుకంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేవలం కూటమి ప్రభుత్వంపై బురద చల్లడానికి పరిమితమ య్యారు. ప్రజా పరిపాలన ప్రజల కోసమే జనసేన పార్టీ వ్యవస్థాపకుడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర





అభివృద్ధి జరగతుందని ఉద్దేశంతోనే కేంద్రంతో ఒప్పించి కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ఎంతో కృషి చేశారు ఇప్పటికి కూడా కూటం ప్రభుత్వం చేసిన హామీలన్నీ నెరవేస్తున్నందున రాష్ట్రం సుభిక్షంగా ఉంది గతంలో దూదేకుల కులస్తులను గత ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఓట్లు వేయించుకొనడానికి ఉపయోగించు కున్నారు కానీ కూటము ప్రభుత్వందూదేకుల నూరు కార్పొరేషన్ అమలు చేయడం చాలా సంతోషంగా ఉందని దూదేకుల సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు రాబోయే రోజుల్లో కూడా రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందటం ఖాయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్రిమల ప్రభాకర్ చౌదరి, జింకల సంజీవ, పట్టణ కమిటీ మోహన్ కృష్ణ, మైనార్టీ అధ్యక్షుడు కొట్టం మాలిక్ కమాలిక్,కొండాపురం రఫీ,బి శిక్షావలి,బాబావాలి, శర్మాస్, రంగస్వామి, నల్లబొతుల శ్రీనివాసులు, ఓబులాపురం వెంకటేష్, శివ అభిరామ్, పురుషోత్తం, వడ్డే రామాంజనేయులు, జనసేన పార్టీ నాయకులు షేక్షావలి, జమీర్ , కరూర్ జగదీష్, వడ్డే రాము, ఆటో సిద్ధ, రాముడు, మరియు కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై...

# అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా సహకార అధికారి ఎం.వి. రామ కృష్ణ రాజు

**పాడేరుజూలై 25సూర్య న్యూస్:** సమాచార హక్కు చట్టంపై అవగాహనకలిగి ఉండాలని జిల్లా సహకార అధికారి ఎం.వి. రామ కృష్ణ రాజు అన్నారు.రాష్ట్ర సమాచార కమిషనర్,



రాష్ట్ర సహకార సంఘముల కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా సహకార శాఖ అధికారులు, సిబ్బందికి సమాచార హక్కు చట్టంపై అవగాహనా కార్యక్రమాన్ని జూలై 24, 25 తేదీల్లో నిర్వహించారు. జిల్లా సహకార అధికారి ఎం వి రామ కృష్ణ రాజు ఆధ్వర్యములో కార్యక్రమంలో, సమాచార హక్కు చట్టము 2005 పై అవగాహన కల్పించారు.ఈ సదస్సులో జిల్లా సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ / సూపరింటెండెంట్స్, శ్రీమతి పి ఇందిర లావణ్య, పి సుబ్బారావు ఇతర సహకార సిబ్బంది మరియు పాడేరు డివిజన్ పిఎసిఎస్ సంఘ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ యాక్ట్ ముఖ్య ఉద్దేశ్యం ఇంకా పిఐఓ,ఎపిఐఓ విధులు గురించి జిల్లా సహకార శాఖ అధికారి వారు వివరించారు.

## అతి త్వరలో పార్వతీపురంలో...

# స్పోర్ట్స్ కాంప్లెక్స్

**పార్వతీపురం జూలై 25 సూర్య న్యూస్ :** అతి త్వరలో పార్వతీపురానికి స్పోర్ట్స్ కాంప్లెక్స్ రానుందని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర తెలిపారు. అమరావతిలో రవాణా, యువజన,



క్రీడల శాఖ మంత్రి మండ పల్లి రాంప్రసాద్ రెడ్డిని కలిసి పార్వతీపురం స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం గురించి అడగ్గా, దీనికి సంబంధిం చిన డిపిఆర్ తయారైందని, ఖేలో ఇండియా కార్యక్ర మంలో భాగంగా త్వరలోనే 8 కోట్లు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. గతంలోనే స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి మంత్రి భూమి పూజ కూడా చేశారని వెల్లడించారు.అతి త్వరలో పార్వతీపురంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం ప్రారంభంకానుండటం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే విజయ్ చంద్ర తెలియజేశారు.

## పరిహారం చెల్లించాలని రోడ్డుపై

# బైఠాయించిన బాధితులు

**సీతారామపురం జులై 25 సూర్య న్యూస్ :** పరిహారం చెల్లించకుండానే దౌర్జన్యంగా తమ భూమిలో జాతీయ రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నాయని సీతారామపురం మండలంలోని గుండు పల్లి గ్రామానికి చెందిన భూ బాధితులు మామిడి భాస్కర్ కుటుంబ సభ్యులు వాపోయారు. శుక్రవారం జాతీయ రహదారి నిర్మాణ పనుల వద్ద బాధ్యత కుటుంబ సభ్యులు నిర్మాణ దశలో ఉన్న రోడ్డుపై బైఠాయించి



నిరసన తెలిపారు. శాతి రహదారి నిర్మాణంలో భాగంగా భూమి కోల్పోతున్న తమకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ రోడ్డుపై ఆందోళన చేపడుతున్న బాధితులను పోలీసులు అరెస్టు చేసి సీతారామపురం పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం బాధితులు మామిడి భాస్కర్ మాట్లాడుతూ గుండుపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 93-3లో తమకు 64 సెంట్లు వారసత్వ భూమి ఉండగా దానిలో 50 సెంట్లు హైవే రోడ్డు నిర్మాణానికి పోతుందన్నారు.అధికార యంత్రాంగం నిర్లక్ష్య వైఖరితో అందరితో పాటు తాను నష్టపరిహారం దక్కించుకోవడంలో వెనుకబడిపో యానన్నారు. పరిహారం అందివ్వకుండానే పోలీసు బలగాలను దింపి నేషనల్ హైవే పనులను చేపట్టడం ఎంతవరకు సమంజసమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై తహసిల్దార్, కాంట్రాక్టర్లను వివరణ కోరగా హైవే రోడ్డుకు పోయిన భూమికి సంబంధించి నష్టపరిహారం అందరితోపాటు అతనికి కూడా చెల్లించేలా చర్యలు చేపట్టామని, ఈ లోగా అతని దాయాదులు ఆక్షేపణలు తెలిపి కోర్టును ఆశ్రయించడంతో నష్టపరిహారం చెల్లించేందుకు అంతరాయం ఏర్పడిందన్నారు.ఈ వ్యవహారం కోర్టు పరిధిలో ఉండటంతో పరిష్కారం లభించేంతవరకు తాము వేచి ఉండలేమని అందుకే ఉన్నతాధికారుల ఆదేశాలతో రోడ్డు నిర్మాణ పనులు చేయించడం జరిగిందన్నారు.

# సీతారామపురం ఎంపీడీవోగా ఎం.సాయి ప్రసాద్


**సీతారామపురం జులై 25 సూర్య న్యూస్ :** మండల ఎంపీడీవో గా ఎం. సాయి ప్రసాద్ శుక్రవారం పదవి బాధ్యతలను చేపట్టారు. ఈయన మర్రిపాడు డిప్యూటీ ఎంపీడీవో గా పని చేస్తూ పూర్తి అదనపు బాధ్యతలతో బదిలీపై ఇక్కడికి వచ్చారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా చేయడమే గాక మండల పరిషత్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు.



# వీరాపురంలో పశువులు ఆసుపత్రిలో కనిపించని వైద్యులు

## పాపం విదేశీ పక్షులను పట్టించుకోని అధికార యంత్రాంగం..!

**చిలమత్తూరు జులై 25 సూర్య న్యూస్ :** మండల పరిధిలో నున్న వీరాపురం గ్రామం కాదు కాదు విదేశీ పక్షుల కేంద్రం అదేనండి యర్రకళ్ల కొంగలు ఉండే ఉరిలో పశువులు ఆసుపత్రి ఉన్న ప్రభుత్వం వైద్యుడిని నియమించిన ఉదయం 9 గంటలకు రావ డం, 10 వెళ్లడం, వెళ్లడం, ఇలా ఇస్తాను సరంగా వైద్యులు వ్యవహరిస్తూ న్నారని గ్రామస్తులు చెబుతున్నారు ఆసుపత్రి నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలం అందుబాటులో లేక పోతే అదే గ్రామానికి చెందిన ఒక పక్కుల, జంతు ప్రేమికుడు ప్రొపెసర్ విశ్వనాథ్ రెడ్డి రిటైర్డ్, బెంగుళూరు. ఆయనకు చెందిన యంతో విలువైన స్థలంను ఆసుపత్రి నిర్మాణం కోసం ఇచ్చి ముగా జీవాలకు అదే మాద్రి ఈ గ్రామానికి విశిష్ఠ అతిథులు అయినా సైబీరియన్ పక్షులు కు ఎప్పుడు వైద్యం అందుబాటులో ఉండాలనే సకల్పంతో ఆయన సహకారం తో నిర్మాణం చెప్పట్టారు, అనంతరం ఆసుపత్రి కి కావాల్సిన పరికరాలు మందులు సహాయం చేశారు, అయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రభుత్వం ఇక్కడ పశు వైద్యలను నియమించారు. అయితే వచ్చే వైద్యులు మాత్రం వచ్చామా, పోయమా, నెల గడిచిందా నెలసరి వేతనం అందిందా అన్నట్లు గా వ్యవహరించడం చూసి ప్రజలు ఆశ్చర్యం






వ్యక్తిత్వ%శీ% చేస్తున్నారు, గాలి వానకు పక్షులు కు రెక్కలు, కాళ్ళు విరిగి పడి ఉంటే ఒక్క పశు వైద్యులు అందుబాటులో లేరు, పోనీ స్థానిక పక్షి ప్రేమికులు తీసుకొని వైద్యం చేపిద్దామంటే ఎప్పుడు మూసి వేసే ఉంటుంది. అని గ్రామస్తులు చెబుతున్నారు. విదేశి పక్షులు ను చూడడానికి వచ్చే పర్యాటకులు పక్షులు బాధలు చూసి పశువులు ఆసుపత్రి అందుబాటులో ఉన్న వైద్యులు లేకపోవటం తో చాలా అన్యాయం అని ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా ఉన్నత అధికార యంత్రాంగం ఇక్కడ నియమించిన పశు వైద్యులను స్థానికంగానే ఉంచి 24 గంటలు విదేశీ పక్షులు కు మరియు పాడి రైతులు కు వైద్యం అందుబాటులో ఉండేలా ఉన్నత అధికారులు చర్యలు చేపట్టాలని దుమ్మా కొట్టె అధికారుల పై చర్యలు చేపట్టాలని ప్రజలు, పర్యాటకులు, కోరుకుంటున్నారు.

# కరెంటు షాక్‌తో వ్యక్తి మృతి

**చింతలపూడి జూలై 25 సూర్య న్యూస్** మండల పరిధిలో ని నాగిరెడ్డిగుండె గ్రామానికి చెందిన భూక్యా బాలు /తండ్రి గాంధీ 41,సం లు అను అతను తన మేకలను మేపుటకు



వైస్సార్ కాలనీ సమీపంలో లో ఉన్న వాడిత్య వెంకటేశ్వరావు కి చెందిన ఫెన్సింగ్ వేసి ఉన్న పామాయిలు తోటలోకి వెళ్లి తిరిగి వస్తు వర్షం పడుతుండగా తోటలోనుండి బయటకి ఫెన్సింగ్ ని తీసుకొని వస్తుండగా వర్షం వలన ప్రమాదపుశాత్తు ఫెన్సింగ్ కి దగ్గరలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ నుండి కరెంట్ వచ్చి షాక్ కి గురి అయ్యి మరణించడం జరిగినది. మృతుని కి పెళ్లి అయ్యి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుని భార్య భూక్యా వీరమ్మ అనువారి ఫిర్యాదు పై చింతలపూడి ఎస్ ఐ సతీష్ కుమార్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సీఎం సహాయ నిధి..
# పేదలకు వరం: కాలువ

**రాయదుర్గం జూలై 25 సూర్య న్యూస్:** పేదలకు అపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఓ వరమని ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు అన్నారు. ఎమ్మెల్యే నివాసంలో శుక్రవారం





చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే మాట్లా డుతూ అనారోగ్యంతో బాధపడు తూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన 26 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజురైన రూ.17 లక్షల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. అత్యవసర సమయాల్లో చికిత్స చేయించుకున్న కుటుంబాలకు బాసటగా నిలుస్తున్న ప్రభుత్వం భారతదేశంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వమే అని చెప్పడానికి ఎంతో ఆనందంగా ఉంది. బాధితులు అందరిని ఆదుకోవడానికి ఎప్పుడు ముందుంటాననీ హామీ ఇస్తున్నాను. రాయదుర్గం నియోజకవర్గం లో ఇలాంటి వాళ్లు ఎవరైనా ఆర్థికంగా ఇబ్బందులు పడతా ఉంటే వాళ్లకి కూడా సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నాను అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గుమ్మఘట్ట మండల కన్వీనర్ గిరి మల్లప్ప. క్లస్టర్ ఇన్చార్జ్ కాలువ సన్నన్న. వీరాపురం సర్పంచ్ నాగరాజు. టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# డీజీపీని కలిసిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర


**పార్వతీపురం జూలై 25 సూర్య న్యూస్ :** అమరావతి పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పలువురు మంత్రులు ఉన్నతాధికారులను కలిసి జిల్లాకి సంబంధించిన



మౌలిక వసతులకు నిధులు కోరుతున్నారు. తాజాగా డీజీపీ హరీష్ కుమార్ గుప్తాను మర్యాదపూర్వకంగా కలిసి, జిల్లాలో పోలీస్ స్టేషన్లకు మౌలిక వసతులు కల్పనకు నిధులు కేటాయించాలని గంజాయి, నాటు సారాను పూర్తిగా అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే విజ్ఞప్తి పై సానుకూలంగా స్పందించిన డిజిపి హరీష్ కుమార్ గుప్తా నిధులు మంజూరుతో పాటు నాటు సారా, గంజాయి అరికట్టడానికి సత్వర చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# చదువుతో జీవితానికి భద్రత


**ఎమ్మిగనూరు టౌన్ జులై25 సూర్య న్యూస్:** విద్యార్థులు చదువుకోవడం వలన జ్ఞానం, నైపుణ్యాలు సంపాదించడమే కాకుండా సామాజికంగా, ఆర్థికంగా కూడా అభివృద్ధి



చెందుతారని ఎమ్మిగనూరు శ్రీ మల్లికార్జున ఆర్థోపెడిక్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ సి. మల్లికార్జున, యాపిల్ డయాగ్నోస్టిక్ సెంటర్ అధినేత కె. భీరప్ప, ప్రధానోపాధ్యాయులు డి. నాగన్న పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మిగనూరు మండలం బోడబండ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మల్లికార్జున ఆర్థోపెడిక్ హాస్పిటల్, యాపిల్ ల్యాబ్ ఆధ్వర్యంలో ఉచితంగా నోటు పుస్తకాలు, పెన్నులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువు విద్యార్థుల జీవితంలో స్థిరత్వాన్ని, భద్రతను అందిస్తుందన్నారు. చదువు వలన ఆలోచన విధానం మెరుగుపడుతుందని, వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నల్లన్న, ప్రమీల, హాస్పిటల్ మేనేజర్ నరసింహులు, గ్రామ పెద్దలు తమ్మయ్య, మార్లపాటి వెంకటేశ్వర్లు, పైరాజ్యం వెంకటరాముడు, సురేష్ చౌదరి, జగదీశ్ చౌదరి, పైరాజ్యం తిక్కయ్య, కడివెళ్ళ హనుమంతు, వడ్డే మధు, ప్రహ్లాద, చెన్నప్ప, కురువ శంకర్ పాఠశాల చైర్మన్, వైస్ చైర్మన్ లు పైరాజ్యం వీరేష్, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మజ్జి కృష్ణమోహన్...
# జన్మదిన వేడుకలు

**పార్వతీపురం జూలై 25 సూర్య న్యూస్ :** పార్వతీపురం పట్టణం,టిడిపి సీనియర్ నాయకులు మజ్జి కృష్ణమోహన్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. తన





నివాసంలో కేక్ కటింగ్ చేసి అనంతరం పలు సేవా కార్యక్రమా లు లో పాల్గొన్నారు. పార్వతీపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అక్షయ పాత్ర లో రోగులకు భోజనాలు ఏర్పాటు చేసి రొట్టెలు బిస్కెట్స్ పంపిణీ చేసారు. అనంతరం కంగటి వీధి జంక్షన్ వీర బ్రహ్మేంద్ర స్వామి విగ్రహం వద్ద, ఆహార ప్యాకెట్లు పంపిణీ చేసారు. కొత్తవలసలోని అభిమానులు కేక్ కటింగ్ చేసి తమ అభిమానాన్ని తెలియజేశారు. పాత బస్టాండ్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి పాత బస్టాండ్ వద్ద అన్నసమారాదన కార్యక్రమం నిర్వహించరు. ఈ కార్యక్రమంలో మజ్జి కృష్ణమోహన్ గారికి,టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన...
# పిడిఎస్‌యూ విద్యార్థి సంఘం నాయకులు

**హిందూపురం జూలై 25సూర్య న్యూస్:** స్థానిక పట్టణం లోని బాలికల జూనియర్ కళాశాలలోశుక్రవారం మధ్యన భోజనంపథకం ను పరిశీలించిన పి డి ఎస్ యూ నాయకులు .సన్న బియ్యం బదులు స్టోర్ బియ్యంతోనే అన్నం వండి పెడుతున్నారు.విద్యార్థులకు అందించే కోడిగుడ్లు చాలా నాసిరకంగా చిన్న సైజులో అంది స్తున్నారు మంచి కోడిగుడ్లు ను సప్లై చేయాలి.ఈ సందర్భంగా పి డి ఎస్ యూ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు బాబావలి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన ప్రారంభించింది ప్రభుత్వ పాఠశాల మరియు కళాశాలలో సన్నబియాన్ని సప్లై చేసి వాటిని విద్యార్థులకు వండి పెట్టాలని చెప్పినప్పటికీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దీనికి భిన్నంగా స్టోర్ బియ్యముతో వండిన అన్నాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పెడుతున్నారు.ప్రభుత్వ జూనియర్ బాలికల



కళాశాలలో విద్యార్థినిలకు మెనూ ప్రకారం నాణ్యమైన మధ్యాహ్నం భోజనాన్ని అందించాలని కోరారు విద్యార్థినులకు ఇచ్చే కోడిగుడ్లు కూడా చాలా చిన్నవిగా ఉన్నాయి మంచి కోడిగుడ్లను సప్లై చేసే విధంగా చూడాలని. వీరికి వంటగది లేకపోవడం వల్ల ఎక్కడో వండిన అన్నాన్ని తీసుకోవచ్చు కళాశాలలో విద్యార్థినీలు వడ్డిస్తున్నారు కనుక వీరికి వంటగదిని ఏర్పాటు చేయాలని విద్యాశాఖ అధికారులు స్పందిం చి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘంగా కోరుతున్నాము లేనిప క్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహి స్తామని తెలిపారు.ఈ కకార్యక్రమంలో పి డి ఎస్ యూ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు బాబావలి జిల్లా కమిటీ సభ్యులు నాగేంద్ర ,అనుదీప్, నందీష్ ,పట్టణ నాయకులు నజీర్, మహేంద్ర, నవతేజ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి తాగునీటి కొళాయి

**- శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి**

**శ్రీశైలం(ప్రాజెక్ట్) జులై 25 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని సున్నిపెంట గ్రామంలో ప్రతి ఇంటికి నీటి కొళాయి ఇచ్చి తాగునీటి సమస్య నుంచి ప్రజలను కాపాడుతామని





శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తెలిపారు.శుక్రవారం సున్నిపెంట గ్రామంలోని అక్కమ్మ సెంటర్ వద్ద ఇంటింటికి తాగునీటి కొళాయి పనులకు భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. గ్రామీణ త్రాగు నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ ఆధ్వర్యంలో రూ.5 కోట్ల14 లక్షల రూపాయల వ్యయంతో సున్నిపెంట గ్రామమునకు నీటి వసతి మరియు 100% ఇండ్లకు మంచి నీటి కుళాయిలు ఏర్పాటు చేయనున్నారు. సున్నిపెంట గ్రామంలో గత కొన్ని ఏళ్లుగా తాగునీటికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు ఈ నేపథ్యంలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా ఉండేందుకుగాను ప్రభుత్వంతో చర్చలు జరిపి నిధులు మంజూరయ్యాలా ఎమ్మెల్యే గారు కృషి చేశారు ఈ పనుల ద్వారా సుండి పెంట ప్రజలకు తాగునీటి దాహార్తి తీర్చడంతో పాటు ఇంటింటికి కొలాయి ద్వారా ప్రతిరోజు నీటిని సరఫరా చేయనున్నారు.

## నివాసాల వద్ద విద్యుత్ ట్రాన్స్ఫార్మర్..
# నిర్మాణం చేపట్టవద్దని ఆందోళన

**సీతారామపురం జులై 25 సూర్య న్యూస్ :** మండలంలోని పడమటి రొంపిదొడ్ల గ్రామంలో నివాసాలు ఉండే దగ్గర విద్యుత్ ట్రాంఫార్మర్ పెట్టవద్దని మండల సిపిఎం నాయకుడు కోడే



రమణయ్య ఆధ్వర్యంలో పడమటి రొంపిదొడ్ల గ్రామస్తులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ప్రజలు నివాసం ఉండే చోటు నుండి 100 అడుగుల దూరంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసుకొనే నిబంధన ఉన్నా విద్యుత్ సిబ్బంది,కాంట్రాక్టర్ తో లాలూచి పడి జనావాసాల దగ్గరే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేస్తున్నారని వాపోయారు. ట్రాన్స్ఫార్మర్ నిర్మాణ పనులలో భాగంగా గుంతలు తీస్తున్న సమయంలో గ్రామస్తులు కాంట్రాక్టర్ ను నిలదీయగా గ్రామస్తులపై కాంట్రాక్టర్ దురుసుగా ప్రవర్తించారాన్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఇళ్ళకు దూరంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసుకోవాలని కోరారు.

# ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమము పాటించాలి

**సబ్-యూనిట్ అధికారి సిద్దయ్య**

**పులివెందుల టౌన్ జూలై 25సూర్య న్యూస్:** మండల పరిధిలో ని నల్లపురెడ్డిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అచ్చివెల్లి లో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో



జాతీయ డెంగ్యూ మాసోత్సవం సందర్భంగా "ఫ్రైడే-డ్రైడే" కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా, బొదకాలు వంటి వ్యాధులపై అవగాహన కల్పించడంతో పాటు, "ప్రతి శుక్రవారం – డ్రైడే" పాటించాలని ప్రజలకు అవగాహనా కల్పించి. ఇంటింటా వెళ్లి ఫీవర్ సర్వే మరియు లార్వా సర్వేలు నిర్వహించి, ప్రజలకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని దోమ కాటుకు గురి కాకుండా దోమతెరాలు వాడాలి అని,దోమల పెరుగుదలకు అవకాశం ఉన్న నీటి నిల్వలు తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు మాధవి దేవి, సరస్వతీ, గోపాల్ నాయక్, యం.ఎల్.హెచ్.పి/సి.హెచ్.ఓ. శివ సౌజన్య, ఆశా కార్యకర్తలు భారతి, భాగ్యలక్ష్మి స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఆత్మరక్షణ ఆత్మగౌరవ రాజ్యాధికారం సాధన పోరాట సదస్సును
# విజయవంతం చేయండి

**దళిత బహుజన పార్టీ జిల్లా ఇంచార్జ్ ఎమ్ రామచంద్ర పిలుపు**

**ఉదయగిరి జూలై 25 సూర్య న్యూస్ :** ఈనెల 31వ తేదీన నెల్లూరు లోని డాక్టర్ అంబేద్కర్ భవన్ లో జరగనున్న దళితుల ఆత్మరక్షణ, ఆత్మ గౌరవ రాజ్యాధికారం సాధన పోరాట సదస్సు ను విజయవంతం చేయాలని దళిత బహుజన పార్టీ జిల్లా ఇంచార్జ్ ఎమ్ రామచంద్ర





పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఈ నెల 31 వ తేదిన మధ్యాహ్నం 3 గంటలకు అంబేద్కర్ భవన్ లో సదస్సు జరుగుతుందని, అనంతరం నగరం లో పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని అన్నారు . అదేవిధంగా ఈ కార్యక్రమానికి దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు సుప్రీం కోర్ట్ న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ ముఖ్య అతిధి గా వస్తున్నారని అన్నారు. అలాగే మాలమహానాడు జాతీయ కమిటీ అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ వి ఎల్ రాజు ప్రధాన వక్త గా పాల్గొంటారని తెలిపారు. మరియు దళిత బహుజన పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ అధ్యక్షురాలు దాసరి అన్నపూర్ణ హాజరవుతారని, దళిత ఉద్యమం నాయకులు, డాక్టర్ అంబేద్కర్ వాదులు, అణగారిన బాధితుల సమాజం అంతా ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి రావాలని పార్టీ జిల్లా ఇంచార్జ్ ఎమ్ రామచంద్ర ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## భాజపా రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్...
# పర్యటనను విజయవంతం చేయండి

**భాజపా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్**

**వేంపల్లె జూలై 25 సూర్య న్యూస్ :** భాజపా రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కడప జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు వేంపల్లి లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భాజపా పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా ఈ నెల 27న తిరుమల తొలిగడప కడప నుండి తన పర్యటనను ప్రారంభించడం శుభప్రదమని తెలిపారు. ఒక చేత్తో పార్టీ జెండాను మరో చేత్తో కూటమి అజెండాను పట్టుకొని రాష్ట్ర ప్రజలకు కూటమి చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను తెలియజేస్తారని అన్నారు. కూటమి ధర్మాన్ని పాటిస్తూ భాజపాను బలోపేతం చేసేందుకు ఈ యాత్ర చేపట్టినట్లు ఆయన తెలిపారు. జిల్లాల్లో ఉండే అన్ని మండలాల నుంచి పెద్ద ఎత్తున జాతీయవాదులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. హరిహర వీరమల్లు చిత్రంపై విష ప్రచారం తగదని అన్నారు.



మొగలులు మన దేశంపై దండయాత్ర చేసి ఎదురు తిరిగిన వారిని హతమార్చింది నిజం కాదా అని అన్నారు. ఆనాడు మనదేశంలో ముస్లింలు చనిపోలేదా కేవలం ఒక వీరుని చరిత్ర ఆధారంగా తన గొప్పదనాన్ని ప్రజలకు తెలిపేలా తీసిన సినిమానే కానీ ఒక మతాన్ని కించపరిచేలాంటిది కాదని అన్నారు. మీరు వక్ర బుద్ధితో చూస్తే వక్రమంగానే కనపడుతుందని, సక్రమ బుద్ధితో చూస్తే సక్రమంగా కనిపిస్తుందని చెప్పారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి ప్రజల్లో వస్తున్న ఆదరణను ఓర్వలేక వైకాపా కాంగ్రెస్ సిపిఐ కుహనా లౌకిక వాదులు విమర్శలను గుప్పిస్తున్నారని తెలిపారు. స్వామి వివేకానందుడు చెప్పినట్లు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెరిగే కొద్దీ సనాతన ధర్మం గొప్పదనం ఫరడ విలుతుంది కానీ బిన్నత్వంలో ఏకత్వంలా ఉన్న మన దేశ ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే వారితో కాదని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్ సునీల్ కుమార్, చరణ్, శ్రీనివాసులు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### పులివెందుల నియోజకవర్గ సమస్యలపై చంద్రబాబుకు

## లేఖ ద్వారా తెలియజేస్తాం

**వేంపల్లె జూలై 25 సూర్య న్యూస్ :** పులివెందుల నియోజకవర్గంలోని పలు సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు కు లేఖ ద్వారా తెలియజేసి పరిష్కారం కోసం కృషి చేస్తామని



వైయస్ షర్మిల చెప్పారని పులి వెందుల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి తెలిపారు. ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి రెడ్డిని శుక్రవారం విజయవాడలోని పార్టీ కార్యాలయంలో పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మూలంరెడ్డి. ధ్రువకుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గంలోని పలు సమస్యలపై వైఎస్ షర్మిలారెడ్డి తో నియోజకవర్గ ఇన్చార్జ్ ధ్రవ కుమార్ రెడ్డి చర్చించారు. ముఖ్యంగా పులివెందుల మెడికల్ కాలేజీ, వేంపల్లిలో ఆగిపోయిన రోడ్డు నిర్మాణ పనులతో పాటు తదితర వాటిపై సుదీర్ఘంగా చర్చించారు. అలాగే నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై కూడా వైయస్ షర్మిల పలు సూచనలు చేసినట్లు తెలిసింది. నియోజకవర్గంలోని స్థానిక సమస్యలు పరిష్కారం కాకపోతే ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేక ద్వారా నియోజకవర్గ సమస్యలను తెలియజేసి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఆమె చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు.

## కూటమి పాలనతో రాష్ట్రానికి భరోసా..

### బండారు సత్యానందరావు

**కొత్తపేట జూలై 25 సూర్య న్యూస్:** కూటమి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతున్నాయని కొత్తపేట ఎమ్మెల్యే




బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. కొత్తపేట మండలం గంటి గ్రామంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం నుంచి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. పెరిగిన పింఛన్లు, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం వంటి సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని సైతం ఎమ్మెల్యే బండారు ప్రజలకు వివరించారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు సౌకర్యాలు అమలుకానున్నాయని తెలిపారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

### పదో దఫా ముగ్గురికి 3 లక్షల రూపాయల

## సీఎంఆర్ఫ్ చెక్కుల పంపిణీ

**కాకినాడ బ్యూరో జూలై 25 సూర్య న్యూస్:** కాకినాడ గుడారిగుంట లో గల కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ కార్యాలయం వద్ద రూరల్ నియోజకవర్గం




పరిధిలో గల 3 ముగ్గురు కి సుమారు 3లక్షల 66 వేల 423 రూపాయలు ముఖ్య మంత్రి సహాయనిది ద్వారా మంజూరు అయిన చెక్కులను కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ చేతుల మీదుగా లబ్ధిదారులు (గోనెలా లోవరాజు, పెద్దింశెట్టి వీరబ్రహ్మం, దాసరి లక్ష్మి ) లకు అందజేశారు. ఈ సందర్భంగా పంతం నానాజీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు అభివృధికి పెద్ద పీట వేస్తూ గత ప్రభుత్వ పనితీరు వల్ల ఆర్థిక భారంతో ఇబ్బందులు పడుతున్న కూడా ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా సహాయం అందిస్తుందన్నారు.ఇప్పటివరకు 1 కోటి 60 లక్షల రూపాయల విలువ చేసే చెక్కులు (ఎల్ ఒ సి )లతో కలిపి 97 మందికి అందించడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి ఒక్కరి సమస్యలను పరిష్కరించేందుకు...

## కృషి చేస్తా : ఎంపీ అవినాష్ రెడ్డి

**పులివెందుల టౌన్ జులై 25సూర్య న్యూస్:** ప్రతి ఒక్కరి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని కడప పార్లమెంట్ సభ్యుడు వైయస్ అవినాష్ రెడ్డి హామీ ఇచ్చారు. శు




క్రవారం స్థానిక భాకరాపురం లోని ఎంపీ తన నివాసంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల వినతులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎవరు కూడా అధైర్యపడవద్దని ప్రతి ఒక్కరి సమస్యలను పరిష్కరించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన ప్రజలకు అభయం ఇచ్చారు. అలాగే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఎక్కడ కూడా అభివృద్ధి పనులు జరగలేదని, కేవలం వైకాపా నాయకులనే టార్గెట్ చేసి అక్రమ కేసులు బనాయిస్తూ జైలుకు పంపుతున్నారని ఆయన ఆరోపించారు. ఎన్ని కేసులు పెట్టినా వైకాపా నాయకులు భయపడరని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఏడు మండలాల ప్రతినిధులు కార్యకర్తలు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### టిడిపి సీనియర్ నేత రమణ రెడ్డిని పరామర్శించిన...

## టిడిపి ఇంచార్జ్ కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి

**రైల్వే కోడూరు జూలై 25 సూర్య న్యూస్:** ఓబులువారిపల్లి మండలం టిడిపి సీనియర్ నేత బాలిరెడ్డిపల్లి రమణ రెడ్డి బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా తిరుపతి గంటా న్యూరో హాస్పటల్



లో చికిత్సపొందుతున్నారని తెలుసుకున్న రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి హాస్పటల్ కు వెళ్లి రమణ రెడ్డి ని పరామర్శించారు. రమణారెడ్డి ఆరోగ్య పరిస్థితిని వైద్యుల ను అడిగి తెలుసుకున్నారు కుటుంబ సభ్యులను పరామర్శించారు త్వరగా కోలుకోవాలని రూపానంద రెడ్డి ఆకాంక్షిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమం లో బత్తెన వేణుగోపాల్ రెడ్డి,టిడిపి నేతలు పాల్గొన్నారు.

# జమీన్ రైతు ఓ బ్లాక్ మెయిల్ పత్రిక..!

### జర్నలిజం ముసుగులో బ్రోకరిజం చేస్తున్న డోలేంద్ర ప్రసాద్ కు తగిన బుద్ధి చెబుతాం

### జమీన్ రైతు అబద్ధపు రాతలను తీవ్రంగా ఖండిస్తున్నాం

### విపిఆర్ పై అబద్ధపు కథనాలు రాసిన డోలేంద్రప్రసాద్ బహిరంగ క్షమాపణలు చెప్పాలి.

### డిప్యూటీ మేయర్ రూప్ కుమార్, టిడిపి నాయకులు కమలాకర్ రెడ్డి

**నెల్లూరు జులై 25 సూర్య న్యూస్ :** జమీన్ రైతు పత్రిక అధిపతి డోలేంద్ర బ్లాక్ మెయిల్









రాజకీయాలకు పాల్పడుతు న్నారని నెల్లూరు కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ధ్వజమెత్తారు. జర్నలిజం ముసుగులో బ్రోకరిజం చేస్తున్న డోలేంద్ర ప్రసాద్ కు తగిన బుద్ధి చెబుతామన్నారు. నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేరిట ప్రసాద్ రాసిన దుర్గమార్గపు కథనాలను ఖండిస్తున్నామని అన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారిపై ఇప్పటికే పలుమార్లు కథనాలు రాసినా నిజా నిజాలు తెలుసుకొని రాస్తారులే అన్న ఆలోచనతో సైలెంట్ గా ఉన్నామని, కానీ జమీన్ రైతు పేపర్ హద్దులు దాటుతుండడంతో నిలదీయాల్సి వచ్చిందని చెప్పారు. ఆయన రాసిన కథనానికి సంబంధించిన ఆధారా లను అడిగామని, ఎలాంటి సమాధానం చెప్పలేదన్నారు. ఎవరు డబ్బులు ఇచ్చారు నిరూపించాలని గట్టిగా ప్రశ్నించారు. ఆధారాలు ఉంటే రాయడంలో తప్పు లేదని కానీ ఇలా అవాస్తవాలు రాస్తూ విపిఆర్ ని డీఫ్రేమ్ చేయాలని చూడటం సహించలేమన్నారు. రాజకీయాల్లోకి రాకముందే అనేక సేవా కార్యక్రమాలు చేసిన ఘనత వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ది అన్నారు. జిల్లా వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమం చేసిన ఆయనపై దురుద్దేశంతో ఇలాంటి రాతలు రాయడాన్ని సభ్య సమాజ అంగీకరించదని స్పష్టం చేశారు. ఇలాంటి తప్పుడు కథనాలు రాయడం మంచి పద్ధతి కాదని, మరొకసారి ఇలాంటివి జరిగితే తగిన విధంగా స్పందిస్తామని హెచ్చరించారు. టిడిపి నాయకులు కోదూరు కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ..వేమిరెడ్డి పై చేసిన ఆరోపణను నిరూపించాలని డిమాండ్ చేస్తే దానికి డోలెంద్రప్రసాద్ నీళ్లు నమలారని చెప్పారు. ప్రజా సంక్షేమం కోసం పార్టీ ఆఫీసు కడుతున్న విషయాన్ని కూడా వక్రీకరించడం దారుణం అన్నారు. గతంలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దగ్గర నుంచి ఎంత లబ్ధి పొందావో గుర్తు తెచ్చుకోవాలని చెప్పారు. విపిఆర్ గురించి ఆరోపణలు చేస్తే నమ్మేస్థితిలో నెల్లూరు ప్రజలు లేరని స్పష్టం చేశారు. ఇప్పటికైనా డోలెంద్ర ప్రసాద్ తన తప్పును గమనించి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ విషయాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్తామని తేల్చి చెప్పారు.

## న్యాయవాదుల నిరసన

**జగ్గయ్యపేట జూలై25 సూర్య న్యూస్ :** తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక న్యాయవాదులు శుక్రవారం సీనియర్ న్యాయవాది జగన్నాథ రావు ఆధ్వర్యంలో విధులను



బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు.న్యాయవాదుల ప్రొటెక్షన్ యాక్ట్ ను తక్షణమే అమలు చేయాలనీ, జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ10వేలు స్టైఫండ్ ఇవ్వాలని,న్యాయవాదుల డెత్ బెనిఫిట్స్ ను రూ10,లక్షలకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బద్దుల వెంకట రామయ్య, పసుపులేటి సత్యశ్రీనివాసరావు,దామల సంతోష్, కృష్ణయ్య, గొనెల వెంకటేశ్వర్లు, శ్రీనివాస గౌడ్, గురువులు, రాజు, రావూరి ప్రసాద్,శేషకుమారి తదితరులు పాల్గొన్నారు.

### సాగు చేసిన పంటను ఆర్బికెలో

## నమోదు చేసుకోవాలి

**ఈ క్రాప్ బుకింగ్ ను పర్యవేక్షిస్తున్న మండల వ్యవసాయ అధికారి బి ఉషారాణి**

**దేవనకొండ జూలై 25 సూర్య న్యూస్:** మండల వ్యాప్తంగా రైతులు సాగు చేసిన అన్ని పంటలను ఈ క్రాప్ బుకింగ్ లో తప్పకుండా నమోదు చేసుకోవాలని మండలం



వ్యవసాయ అధికారి బి ఉషారాణి సూచించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ కు సంబంధించి పంట నమోదు కార్యక్రమం ప్రారంభమైందని కాబట్టి మండలంలోని ప్రతి రైతు వేసిన పంటను పంట నమోదు చేసుకోవాలని, పంట నమోదు కొరకు మీ గ్రామాలలో ఉండే రైతు సేవా కేంద్రాలలో రైతు యొక్క పొలం పాస్ బుక్కు, ఆధార్ కార్డ్, బ్యాంక్ అకౌంట్, వన్ బి, పంట నమోదు అప్లికేషన్ ఫారంలో మీరు వేసిన పంట వివరాలను వ్రాసి రైతు సేవా కేంద్రాలలో అందజేసి పంట నమోదు పూర్తి చేసుకోవాలని తెలియజేశారు. దీని ద్వారా అన్నదాత సుఖీభవ పంట నష్టపరిహారం పంట ఇన్సూరెన్స్ సంబంధిత పథకాలకు అర్హులు అవుతారని కాబట్టి వీలైనంత త్వరగా రైతు సేవా కేంద్రాలలో ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి మన దేవనకొండ మండలంలో దాదాపు 680 మంది రైతుల వి ఎన్.పి.సి.ఐ ఇన్ఆక్టివ్ లో ఉన్నాయని కాబట్టి రైతు సోదరులు మీ బ్యాంకు ఖాతాకు ఎంపీసీఐ లింక్ చేసుకోవాలని తెలియజేశారు. అలాగే మండలంలో ఇంకా కౌలు రైతులు కౌలు రైతు కార్డు చేయించుకోకపోతే వీలైనంత త్వరగా చేయించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మల్లికార్జున, అబ్దుల్ సలాం, గ్రామ వ్యవసాయ అధికారి కళావతి భాయ్ రైతు సోదరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సౌకర్యార్థం నూతన బస్సు ఏర్పాటు

**మాదాపురంకు నూతనంగా విద్యార్థి బస్సు నడపడం పట్ల డివైఎఫ్ఐ హర్షం**

**దేవనకొండ జూలై 25 సూర్య న్యూస్:** బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థుల సౌకర్యార్థం నూతన విద్యార్థి ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేశారు. మాదాపురం, జిల్లెడు బుడకల, ఓబులాపురం గ్రామాల విద్యార్థుల అవస్థల నేపథ్యంలో ప్రజాసంఘాల, రాజకీయ పార్టీల మరియు విద్యార్థి విద్యార్థినిల, మరియు మండల స్థాయి అధికారుల చొరవ ఆయా గ్రామాల ప్రజల విజ్ఞప్తి మేరకు ఆర్టీసీ అధికారులు మాదాపురం



కు నూతనంగా బస్సు వేయడం పట్ల భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) మండల అధ్యక్ష కార్యదర్శులు మహేంద్ర, శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు వారు విద్యార్థినీ, విద్యార్థులను కలిసి మీ యొక్క ఇబ్బందుల నేపథ్యంలో మండల స్థాయి అధికారులు, చాలా మంది పెద్దలు, ప్రజాసంఘాలు మరియు మీ డిమాండ్ మేరకు ఆర్టీసీ అధికారులు గురువారం నుండి మాదాపురం కు ప్రత్యేకంగా విద్యార్థి బస్సు నడుపుతారని సమస్య తీవ్రం గాకుండా సకాలంలో జోక్యం చేసుకుని స్పందించిన అధికారులకు డివైఎఫ్ఐ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదేవిధంగా విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై కూడా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నట్లు వారు పేర్కొన్నారు మాదాపురంకు నూతన బస్సు నడపడం లో స్పందించి సహకరించిన అందరికి కూడా డివైఎఫ్ఐ ధన్యవాదాలు తెలియజేస్తుందని వారు తెలిపారు.

### కావలిలో వైఎస్ఆర్సిపి...

## రీజినల్ కోఆర్డినేటర్ కారుమూరి

**వైఎస్ఆర్సిపి నాయకులతో చిట్ చాట్**

**నెల్లూరు జులై 25 సూర్య న్యూస్:** నెల్లూరు జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు శుక్రవారం కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి నివాసానికి



విచ్చేశారు... వైఎస్ఆర్సిపి నాయకులతో కాసేపు చిట్ చాట్ చేశారు అనంతరం రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డితో పలువంశాలపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు... కావలి వైఎస్ఆర్సి పి నాయకులకు కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అలాగే తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.. ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే త్వరితగతిన పరిష్కరిస్తామని కార్యకర్తలలో భరోసానింపారు.... గతంలో రీజినల్ కోఆర్డినేటర్ గా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి వ్యవహరిస్తూ ఉండగా ఇటీవల ఆయన మద్యం కుంభకోణంలో అరెస్టు కాగా.. రిమాండ్ విధించిన నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో రీజినల్ వైఎస్ఆర్సిపి రీజినల్ కోఆర్డినేటర్ నియమించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైఎస్ కావలి వైఎస్ఆర్సిపి పట్టణ వార్డ్ ఇంచార్జ్ లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం : ఎమ్మెల్యే జయసూర్య

**నందికొట్కూరు జూలై 25 సూర్య న్యూస్:** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య నందికొట్కూరులో పర్యటించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తన పాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటి ప్రచారాన్ని పండగ వాతావరణంలో ప్రారంభించింది. ఏడాది కాలంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలు కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో జరిగన విజయాలను ప్రజలకు వివరించారు.రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు బృందాలుగా ఏర్పడి ప్రతి ఇంటినీ సందర్శిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న 'సూపర్ 6' హామీల పురోగతిని ప్రజలకు వివరిస్తున్నారు. సంక్షేమ పథకాల అమలు, కీలక ప్రాజెక్టుల వివరాలు, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులపై



ప్రత్యేకంగా ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఓ వృద్ధురాలితో మాట్లాడి ఆమె సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కేవలం ప్రభుత్వ కార్యక్రమాలను వివరించడమే కాకుండా, ప్రజల నుంచి అభిప్రాయాలు, సూచనలు కూడా స్వీకరిస్తున్నారు.ఈ సందర్భంగా పలువురు ప్రజలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాల అమలులో వివక్షను ఎదుర్కొన్నామని, కానీ ఇప్పుడు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంలో 'సూపర్ 6' పథకాలు ఎలాంటి పక్షపాతం లేకుండా అందరికీ సమానంగా అందుతున్నాయని ప్రజలు వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన పనులను ప్రజల ముందు ఉంచడంతో పాటు, భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలపై కూడా ఈ ప్రచారంలో అవగాహన కల్పిస్తున్నారు. ప్రజా భాగస్వామ్యంతో పాలనను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మార్చే దిశగా ఈ దోహదపడుతుందని కూటమి నేతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థుల సమస్యలను...
# పరిష్కరించాలి : ఏఐఎస్ఎఫ్

**మంత్రాలయం జూలై 25 సూర్య న్యూస్:** అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల కార్యాలయం నందు జరిగిన సర్వసభ్య సమావేశానికి



విచ్చేసినటువంటి జాయింట్ కలెక్టర్ భరద్వాజ్ ని ఏఐఎస్ ఎఫ్ నాయకు లు విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు. దీని ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు థామస్ మాట్లాడుతూ స్థానిక హాస్టల్ నందు అనేక సమస్యలు కొట్టుమిట్టాడుతున్నాయి ఆ సమస్యలపై అనేకసార్లు విన్నవించిన ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకోవడం లేదు ముఖ్యంగా బీసీ హాస్టల్ నందు త్రాగునీటి సమస్య అధికంగా ఉంది సరైన మౌలిక సదుపాయాలు కూడా లేని పరిస్థితి కావున కలెక్టర్ స్పందించి విద్యార్థులకు మినరల్ ప్లాంట్ ఏర్పాటు చేసి సరైన మౌలిక వసతులు కల్పించి విద్యార్థుల ఆదుకోవాల్సిందిగా వారు కోరారు అనంతరం జాయింట్ కలెక్టర్ భరద్వాజ్ కి వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా నూతన కార్యవర్గ సభ్యునిగా
# చుండి హరిగోపాల్ రెడ్డి

**ఉదయగిరి జూలై 25 సూర్య న్యూస్:** భారతీయ జనతా పార్టీ నెల్లూరు పార్లమెంటు సంస్థాగత నియామకాలలో భాగంగా జిల్లా అధ్యక్షులు సీపారెడ్డి వంశీధర్ రెడ్డి దుత్తలూరు



మండల మాజీ బిజెపి అధ్యక్షుడు చుండి హరిగోపాల్ రెడ్డి ని నెల్లూరు జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యుడుగా నియమిస్తూ అధికారిక ప్రకటన విడుదలచేశారు. ఇందులో భాగంగా చుండి హరిగోపాల్ రెడ్డి మాట్లాడుతూ,నాకు జిల్లాలో పార్టీ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు పీ వీ ఎన్ మాధవ్, జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసు కుంటున్నానని అన్నారు. ఈ నియామకం తనలాంటి ఎందరో సామాన్య కార్యకర్తలను ప్రోత్సాహాన్ని ఇచ్చి, పార్టీ సంస్థాగతంగా ఎదిగేందుకు తోడ్పడుతుందన్నారు. ఈ నియామకం పట్ల బిజెపి దుత్తలూరు మండల అధ్యక్షులు లెక్కల వెంగళ్ రెడ్డి మరియు పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు హరి గోపాల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నిరుపేదలకు అండగా...
# చంద్రన్న సహాయనిది

### ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే బండారు

**రావులపాలెం జూలై 25 సూర్య న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు అందిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ ఎందరో నిరుపేదలకు అండగా నిలుస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు



సత్యానందరావు అన్నారు. రావుల పాలెం క్యాంపు కార్యాల యంలో శు క్రవారం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వచ్చిన చెక్కులను ఆయన బాధితులకు అందించారు. చెక్కులు అందుకున్న వారి వివరాలిలా 1. చిట్టూరి వెంకట రమణ, అంకం పాలెం, రూ.97474 – 2. కట్టుంగ సుబ్రహ్మణ్యం, వద్దిపర్రు, రూ.40246 – 3. గంటి అనంతలక్ష్మి,వసంతవాడ, రూ.20000 – 4. గంధం పాపారావు, నార్కెడిమిల్లి, రూ.52500 – 5. గోదావరి నాగబాబు, వెదిరేశ్వరం, రూ.192572 – 6. జనిపిరెడ్డి దుర్గ, పొడగట్ల పల్లి, రూ.20000 – 7. నంబు సుబ్బారావు, కొమరాజులంక, రూ. 40013 – 8. పులగం నాగసాయి భవాని, పొడగట్ల పల్లి, రూ.22000 – 9. తేనిశెట్టి వెంకటలక్ష్మి,గంటి,రూ. 20831 – 10. అడ్డాల లక్ష్మీదేవి,అవిడి, రూ.23000 – 11. ఆకుల సత్యనారాయణ, అవిడి, రూ.98000 – 12. సరెళ్ల సుబ్రహ్మణ్యం, గంటి,రూ.32000 – 13. సోంగా ప్రణీత లోకల్ ,కొత్తపేట, రూ.300000 – 14. గెద్దం రత్నకుమారి, గుమ్మిలేరు, రూ.70000– 15. బొర్రా శ్రీనివాసరావు, మడికి, రూ.160023 /– 16. కోన దానయ్య,పెనికెరు, రూ. 130680 – 17. బండారు సుబ్బ రాయుడు, బడుగువానిలంక, రూ.20524 – 18. గోపాలపురపు సూర్య నారాయణ, ఆలమూరు, రూ.15000 – మొత్తం 18 మందికి రూ.1354863 – విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందించారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోకులం షెడ్లు మంజూరీపై...
# హర్షం వ్యక్త పరచిన నాయకులు

**చౌడేపల్లి జులై 25 సూర్య న్యూస్ :** మండలానికి సంబందించి వంద గోకులం షెడ్లు మంజూరయ్యాయని, వాటి మంజూరు చేయడానికి కృషి చేసిన పుంగనూరు నియోజక



వర్గ ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి కి, మంజూరు చేసిన జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు. మండలంలోని 19 గ్రామ పంచాయతీలకు గాను పాడిపరిశ్రమాభివృద్దే ద్యేయం గా ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి లో భాగంగా గోకులాలను అభివృద్ధి పరచాలని తీసుకొచ్చిన సంక్షేమ ఫలాలను చౌడేపల్లి తెలుగుదేశం పార్టి మఝుడలాద్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి మన మండలానికి అభివృద్ధి లో భాగంగా అడిగిన వెంటనే పుంగనూరు నియోజకవర్గం ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి జిల్లా కలెక్టర్ తో చర్చించి చౌడేపల్లి మండలానికి సుమారు 2.25 కోట్ల విలువైన వంద గోకులం షెడ్లు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పాడిని నమ్ముకున్న రైతులు ఈ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

# పేదలకు ఇండ్ల స్థలాలు కొత్త పెన్షన్లు మంజూరు చేయాలి

**నందికొట్కూరు జూలై 25 సూర్య న్యూస్:** జూపాడుబంగ్లా మండల కేంద్రంలో సిపిఐఎంఎల్ లిబరేషన్ పార్టీ ప్రథమ మహాసభ నిర్వహించడం జరిగింది. ఈ మహాసభకు వేల్పుల ఏసన్న అధ్యక్షత వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా సిపిఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు చెరుకు చర్ల గాబ్రియల్ హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇంటి స్థలం ఇస్తామని ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు తీరుస్తామని. హామీ ఇవ్వడం జరిగింది అన్నారు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 మాసాలు అవుతున్న నేటికీని ఇంటి స్థలాలు లేని నిరుపేదలు సచివాలయంలో కానీ తాసిల్దార్ కార్యాలయంలో కనీసం అర్జీ తీసుకునే పరిస్థితి లేదన్నారు సచివాలయంలో ఆన్లైన్ చేసుకునే అవకాశం కూడా లేదన్నారు అందువల్ల తక్షణమే ఇంటి స్థలాలు మంజూరు చేయాలని వీటితోపాటు నిరుపేదలకు వృద్ధాప్య వితంతువు వికలాంగులు ఒంటరి మహిళలు కిడ్నీ బాధితులు పింఛన్ అప్లై చేసుకోవడానికి సచివాలయంలో అప్లై చేసే పరిస్థితి లేదన్నారు ప్రభుత్వము ఒకపక్క వితంతువులకు కొత్త పెన్షన్ మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం తప్ప ఇంతవరకు ఏ ఒక్కరికి పింఛన్ సౌకర్యం అందలేదన్నారు ఒంటరి మహిళలకు గత గతంలో




తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడుతెలుగుదేశం ప్రభుత్వంలో 35 సంవత్సరాలకే ఒంటరి మహిళా పింఛన్ సౌకర్యం కల్పించారని గత ప్రభుత్వం 50 సంవత్సరాలకు వయసును పెంచిందని దీనివలన అనేకమంది ఒంటరి మహిళలు కుటుంబాల దీనవస్థలో వారి పరిస్థితి ఉందన్నారు భర్త వదిలిపోయి కుటుంబ భారం వారి పైన పడి పిల్లలను పోషించుకోవడం జరుగుతుందన్నారు రైతులకు మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్నదాత సుఖీభవ కింద 20 వేల రూపాయలను రైతుల అకౌంట్లో జమ చేస్తామని నేడు మాట మార్చి కేంద్రం కిసాన్ సల్మాన్ నిధి విడుదల చేసినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని చెప్పడం రైతులను మోసం చేయడం అన్నారు వర్షాకాలంలో రైతులు సరైనటువంటి సమయంలో యూరియా తదితర ఎరువులను అందుబాటులో లేక రైతులను బ్యాంకుల చుట్టూ తిరిగిన ఎరువులు దక్కడం లేదన్నారు మండలంలో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్లు 1.2. ఉన్నాయని మండలంలో మిగతా గ్రామాలకు మెట్ట పొలాలకు సాగునీరు అందించే దిశగా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది మండల కార్యదర్శిగా టి నరసింహులు బంగ్లా గ్రామ. శాఖా కార్యదర్శిగా వేల్పుల ఏసన్న సభ్యుల అభిప్రాయంతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కమిటీ సభ్యులుగా. జి గణేష్,గొల్ల సోమప్ప,ఎస్ మహాభాష, ఎస్ అన్వర్, %ా%.ఆశబి, టైలర్ నాగన్న, సామేలు, వేల్పుల రాణమ్మ, కే మల్లేశ్వరి, ఎం శ్రీనివాసులు, బ్రహ్మయ్య కమిటీ సభ్యులుగా తీసుకోవడం జరిగింది జిల్లా నాయకులు. కె. స్వామన్న, ఎస్ బేబీ. బి లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉచిత ఇసుకకు ఉచితంగా లోడింగ్ చేయడానికి
# అవకాశం కల్పించండి

### తిరుపతమ్మ దేవాలయ మాజీ చైర్మన్ నూతలపాటి చెన్నకేశవులు

**ఎన్టీఆర్ బ్యూరో జులై 25 సూర్య న్యూస్:** జిల్లా పరిధిలో జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగంచిప్రోలు గ్రామంలో నూతలపాటి ఫంక్షన్ హాలు లో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ



దేవాలయ మాజీ చైర్మన్ నూతలపాటి చెన్నకేశవులు పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మున్నేరు రేవులో ట్రాక్టర్ లో ఇసుక లోడింగ్ ని ఉచితంగా అందిస్తానని అన్నారు. ఇప్పటికే మిషన్లను పెట్టి ట్రాక్టర్ ల వద్ద 500 రూపాయల నగదును వసూలు చేస్తున్నారన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో పెనుగంచిప్రోలు గ్రామంలో ఇసుక తోలకానికి ప్రస్తుతం ఉచిత ఇసుక తోలకానికి వంద రెండు వందలే తేడానేనని ఆయన అన్నారు. ఇసుక తరలింపులో తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు చింతలపాటి సీతారామయ్య ఉన్న సంగతి అందరికి తెలిసిందేనని ఆయన అన్నారు. రోజుకి వంద ట్రాక్టర్ల ఇసుక లోడింగ్ అవుతున్నాయని,వీటిలో సుమారు 30 ట్రాక్టర్ల లోపే స్థానిక ప్రజానికానికి ఉపయోగపడుతున్నాయని ఆయన తెలియజేశారు. మిగిలినవి ఇతర ప్రాంతాలకు ఇసుక రెండున్నర రెట్లు గిరాకీ ఉండటంతో తరలి వెళ్ళుతున్నాయని ఆయన అన్నారు. మండల పార్టీ నాయకులు వ్యక్తిగతంగా అందరిని కలుపుకొని పోకపోవడంతో సీనియర్లైన మాకు ఇబ్బందులు పడుతున్నామని ఆయన తెలియజేశారు. ప్రజా అవసరల కోసం తెలుగు దేశం ప్రభుత్వాని మంచి గుర్తింపు తెచ్చేలా ఉచిత ఇసుకను అందరికి అందించాలనే ఉద్దేశంతో తాను లోడింగ్ ఫ్రీగా చేస్తానని, ఈ అవకాశాన్ని స్థానిక నాయకులు ఆలోచించాలని ఆయన అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు వ్యక్తిగత ధోరణికి పోకుండా అందరిని కలుపుకొని పోవాలని ఆయన తెలియజేశారు. దీని పై అధిష్టానం ఆలౌచించాలని ఆయన కోరారు.

## పిల్లలకు నాణ్యమైన భోజనం...
# అవసరం లేదంటే ఏజెన్సీ రద్దు

### సుపరిపాలనలో భాగంగా ఎమ్మెల్యే శక్తివంతమైన చర్య

**బుక్కపట్నం జూలై 25 సూర్య న్యూస్ :** పాముదుర్తి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత సరిగా లేదని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తీవ్ర





అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో శుక్రవారం పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే, భోజన నాణ్యతను స్వయంగా పరిశీలించారు. కూరల్లో పప్పు నీళ్లలా ఉందని, నాణ్యత శూన్యంగా ఉందని తీవ్రంగా మండిపడ్డారు. ఇలాంటిది మీ ఇంట్లో పిల్లలకు పెడతారా? అంటూ మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులను ప్రశ్నించారు. పాఠశాల ప్రధానోపాధ్యా యురాలిపై కూడా పర్యవేక్షణ లోపంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందకపోవడం బాధాకరం. అలాంటి ఏజెన్సీలకు ఇకపై అవకాశం ఉండదు. అవసరమైతే ఒప్పందాన్ని రద్దు చేస్తాం అని హెచ్చరించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మారాల పంచాయతీకి వచ్చిన ఎమ్మెల్యే సమీపంలోని పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యతపై ముందుగా వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో పర్యటన చేపట్టారు. పాఠశాలలో కొంతకాలంగా భోజనం సక్రమంగా లేదని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొనడంతో ఈ తనిఖీ చేపట్టారు.

# పాఠశాలలో తొలిసారిగా నో బ్యాక్ బెంచ్

### రావులపాడు హైస్కూల్లో విన్నుత ప్రయత్నం

**రావులపాలెం జూలై 25 సూర్య న్యూస్:** సాధారణంగా సరిగ్గా చదవని అల్లరి బాగా చేసేవాడిని బ్యాక్ బెంచ్ లో కూర్చుని బట్టి ఆనవాయితీకి స్వస్తి చెప్పి ఆధునిక కాలంలో



విన్నుతంగా ఆలోచిస్తున్నారు ఉపా ధ్యాయులు. విద్యార్థులు కూర్చేనే బెంచిలు లియూలి ఆకారంలో అమార్చే పద్ధతి మొదలుపెట్టారు. గతంలో ఇదే తరహా క్లాసులు కేరళలో మొదటి ప్రయోగంగా చేపట్టగా అది మంచి రిజల్ట్ తీసుకొస్తే ఇటీవల కాలంలో తిరుపతి జిల్లాలో ఈ తరహా ప్రయోగం చేసి సక్సెస్ అయ్యారు. ఇక్కడ ఉపాధ్యాయులు దాన్ని ఆదర్శంగా తీసుకుని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా రావులపాలెం మండల పరిధిలోని రావులపాడు గ్రామంలో బ్యాక్ బెంచ్ కి స్వస్తి చెప్పి యు ఆకారంలో బెంచీలను సెట్ చేసి అందరి విద్యార్థులు ముఖాలు స్పష్టంగా కనిపించేటట్టు తరగతి ని నిర్వహించి బోధన చేపట్టారు ఇక్కడ ఉపాధ్యాయులు. ఈ విధానం ద్వారా బ్యాక్ బెంచ్ అనే విధానం కు స్వస్తి చెప్పి యు ఆకారంలో విద్యార్థులను సిట్టింగ్ ఏర్పాటు చేసి విద్యాబాధనను ప్రయోగాత్మకంగా నిర్వహిస్తున్నామని, తద్వారా మంచి ఫలితాలు రాబడతామని దీంతో విద్యార్థులు మానసిక పరిస్థితిని తెలుసుకొని అందరితో సమానంగా పోటీపడి చదివేటట్లు విన్నుతు తరహా ప్రయోగం చేపట్టామని, అక్కడ ప్రధాన ఉపాధ్యాయులు మధుసూదనరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ రాజు మాట్లాడుతూ జిల్లాలో ప్రయోగాత్మకంగా, యు ఆకారంలో సిట్టింగ్ ఏర్పాటు చేసి ప్రయోగాత్మకంగా చేపట్టిన ఈ తరహా విద్యాబాధన మంచి ఫలితాలను ఇస్తుంది అనడం ఏమాత్రం సందేహం లేదని మండల పరిధిలోని అన్ని పాఠశాలలో త్వరలోనే ఈ తరహా విద్యాబోధనకు ప్రణాళిక ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మట్ట సత్యవతి బాబ్జి ఉపాధ్యాయులు కె.వి శేఖర్,జివి గిరి, జ్యోతిబాస్,సత్యవతి, శ్యామల,వీరవేణి, మేరీ జోన్స్,ఆంజనేయులు, సుజాత, వెంకటలక్ష్మి, గోపాలకృష్ణ, పద్మజ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కుల ధ్రువీకరణ పత్రాలు జోడించండి

### : విశ్వహిందూ పరిషత్

**రాయదుర్గం జూలై 25 సూర్య న్యూస్:** రాయదుర్గంలో విచ్చలవిడిగా పాస్టర్ల అవతారం ఎత్తిన కొంతమంది సూడో పాస్టర్లు రెండు వర్గాలుగా విడిపోయి తమ తమ వర్గానికి స్మశాన



వాటికను మరియు చర్చిల నిర్మాణానికి స్థలాలను కేటాయించాలని అధికారులను మరియు ప్రజాప్రతినిధులను కలిసి పోటాపోటీగా వినతి పత్రాలు ఇవ్వడం అందరికీ తెలిసిన విషయమే. అయితే ఈ మీరు స్మశాన వాటికలకు మరియు చర్చి నిర్మాణాలకు స్థలాల కేటాయింపు కోసం వినతి పత్రాలు ఇస్తున్నప్పుడు వినతి పత్రంతో పాటు మీ కుల ధ్రువీకరణ పత్రాలు సమర్పించగలరా అని విశ్వహిందూ పరిషత్ పాస్టర్లను సూటిగా ప్రశ్నిస్తోంది. అంతే కాకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా ఇలాంటి సూడో పాస్టర్లు ఇచ్చే వినతి పత్రాలకు కుల ధ్రువీకరణ పత్రాలుకుల ధ్రువీకరణ పత్రాలు కూడా జోడించి ఇచ్చేలా ఆదేశించాలని విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేస్తున్నది. చట్టంపై గౌరవం లేకుండా, చట్టమంటే భయం లేకుండా తమ తమ కుల ధ్రువీకరణ పత్రాలతో అన్ని సౌలభ్యాలు పొందుతూ పాస్టర్లుగా చలామణి అవుతుండడం సబబు కాదని, ధర్మాన్ని నమ్ముకుని తమ కులాన్ని గౌరవిస్తూ కొనసాగుతున్న వారికి మీరు అన్యాయం చేస్తున్నారని విశ్వ హిందూ పరిషత్ తెలియజేస్తున్నది. మీరు నిజమైన పాస్టర్లైతే మతమార్పిడి తర్వాత చట్ట ప్రకారం మీ కుల ధ్రువీకరణ పత్రాన్ని సరి చేసుకోవాల్సిన అవసరం ఉందని విశ్వహిందూ పరిషత్ గట్టిగా సూచిస్తున్నది.

# చలన చిత్ర నటులు కోట శ్రీనివాసరావు సంస్మరణ సభలో జనసేన అధ్యక్షులు

### తెలుగు చిత్రసీమ విలక్షణ నటుడుని కోల్పోవడం దురదృష్టకరం: సామినేని ఉదయభాను

**ఎన్టీఆర్ బ్యూరో జులై 25 సూర్య న్యూస్** జిల్లా లోని విజయవాడ లో హోటల్ ఐలాపురం కన్వెన్షన్ హాల్ నందు ఎన్టీఆర్ జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షులు అడ్డురి శ్రీరామ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రముఖ చలన చిత్ర నటులు, పద్మ శ్రీ కీ.శే. కోట శ్రీనివాసరావు శ్రద్ధాంజలి సభలో ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం %డ% వైద్య విద్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ ,బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు %ూ.ఎ.చీ%.మాధవ్ తో కలిసి పాల్గొన్న ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను అనంతరం అతిధులతో కలిసి కోట శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సామినేని ఉదయభాను మాట్లాడుతూ పద్మ శ్రీ కీ.శే. కోట శ్రీనివాసరావు తెలుగు సినీ




చరిత్రలో తనకంటూ, ఓ అధ్యాయాన్ని లిఖించుకున్న విలక్షణ నటుడని, కృష్ణా జిల్లా కంకిపాడులో పుట్టి రంగస్థలంపై ఓనమాలు దిద్ది, వెండితెరపై కొత్తదనాన్ని నింపిన నటుడు. ప్రతి పాత్రకూ వంద శాతం న్యాయం చేసే కోటా శ్రీనివాసరావు ఆ పాత్ర తీరు తెన్నుల బట్టి రకరకాల మాండలికాల్లో సంభాషణలు పలుకుతూ అన్నిప్రాంతాల వారితో మా వాడే అనిపించుకున్న మహానటుడని తెలిపారు. రాజకీయాల్లోనూ 1999–2004 మధ్య విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి బీజేపీ తరపున ఎమ్మెల్యేగా పని చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, విజయవాడ నగర బీజేపీ పార్టీ నాయకులు, జనసేన నాయకులు, కోట శ్రీనివాసరావు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయడం
# పి -4 కార్యక్రమం లక్ష్యం

**హిందూపురం జూలై 25 సూర్య న్యూస్ :** రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పి- 4 కార్యక్రమం నకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా హిందూపురం మున్సిపాలిటీ పరిధిలో 31 వార్డు నందు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు శుక్రవారం వార్డు సచివాలయంలో పి-4 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి వార్డు ఇంచార్జ్ సుమో శీన మాట్లాడుతూ పి- 4 పేదల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు, పేదింటి పిల్లలను చదివించడం, పేదలకు ఆర్థిక తోడ్పాటు అందించి వారికి జీవనోపాధి కల్పించడం, అనారోగ్య సమస్యలతో చితికిపోయిన కుటుంబాలకు సాయం అందించి ఆదుకోవడానికి మార్గదర్శకులు ముందుకు రావాలనిఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నూరుల్లా, ప్రవీణ్ రవి ,రియాజ్ ,మహేష్, వార్డు సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## రాయదుర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్‌గా..
# గౌని ప్రతాప రెడ్డి

**రాయదుర్గం జూలై 25 సూర్య న్యూస్:** విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏపీసీసీ చీఫ్ షర్మిలను గౌని ప్రతాపరెడ్డి కలిశారు. తనకు రాయదుర్గం నియోజకవర్గ ఇన్చార్జ్ బాధ్యతలు అప్పగించినందుకు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. రాయదుర్గం రైతు రక్షణా వేదికను స్థాపించి అన్నదాతల సమస్యల నివారనే ధ్యేయంగా రాజకీయ అరంగేట్రం చేసి తనదైన శైలిలో అతి తక్కువ కాలంలో ప్రజాభిమానాన్ని చురగొన్న నాయకుడని గుర్తించి తమ పార్టీకి ఆహ్వానించి రాయదుర్గం నియోజకవర్గం బాధ్యతలు అప్పగించ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ,షర్మిలా మరియు డీ సీ సీ అధ్యక్షులు మధుసూదనరెడ్డి తనపై ఉంచుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని న్యాయవాది గౌని ప్రతాప్ రెడ్డి పత్రికా ప్రకటనను విడుదల చేశారు. వారితో పాటుగా పలువురు నాయకులు పార్టీలో చేరారు, వీరి వెంట రాయదుర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్ ,ఎన్ ఎస్ యూ ఐ జోసెఫ్, దేవిరెడ్డిపల్లి లోకనాథ్ రెడ్డి, మంజు, రాజు తదితరులు ఉన్నారు.





## తూముకుంట గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు

**హిందూపురం జూలై 25 సూర్య న్యూస్ :** మండలం లో తుమకుంట గ్రామంలో ప్రజా ఆరోగ్యము నిమిత్తం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు లో భాగంగా ఎంపీడీవో సరస్వతి , డిప్యూటీ ఎంపీడీవో శివకుమార్ , పంచాయతీ కార్యదర్శి సర్పంచ్ రత్నమ్మ వారి ఆదేశాలు మేరకు తుమకుంట గ్రామంలో రోడ్డు ఇరువైపుల ఉన్న చెత్త దిబ్బలు తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కెంచరాయప్ప , సర్పంచ్ రత్నమ్మ చిన్న వీరప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ హరిత రాయబారులు పాల్గొన్నారు.



# కార్యకర్తలపై చిన్నచూపు పార్టీకే ప్రమాదం

**ఎన్నికల ముందు గొప్పలు తరువాత గుర్తు కూడా లేదు అవుల సుబ్బరాయుడు**

**పుట్టపర్తి జులై 25 సూర్య న్యూస్ :** పార్టీని నిలబెట్టేది కార్యకర్తలే గాని, వారిని నిర్లక్ష్యం చేస్తే ఏ పార్టీ అయినా అధోగతికి దారి తీస్తుందన్నారు తెలుగుదేశం నాయకుడు ఆవుల సుబ్బరాయుడు. ప్రశాంతి గ్రామంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ %-% అధికారంలో ఉన్నప్పుడు ఓ తీరు, లేకపోతే మరో తీరు అనే విధంగా ప్రజా ప్రతినిధులు వ్యవహరిస్తే విశ్వాసం పోతుందని హెచ్చరించారు. గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ అధికారంలో ఉండగా అండగా నిలిచిన కార్యకర్తలను టిడిపి అధికారంలోకి వచ్చాక పూర్తిగా పట్టించుకోలేదని విమర్శించారు. ఎన్నికల ముందు పార్టీలో చేరిన వారికే పెద్ద పీట వేస్తూ, అసలైన వర్గసామర్థ్య నాయకులను, విన్నపమైన కార్యకర్తలను పక్కన పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బు, పదవుల కోసమే కాదు, పార్టీ పరిరక్షణ కోసం పని చేసిన వారిని గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యకర్తలు మారితే పార్టీల తలరాతలే మారుతాయని, ఇప్పుడు ప్రజా ప్రతినిధులు పనిచేసే తీరే పార్టీకి ప్రమాదకరంగా మారుతుందని చెప్పారు. కార్యకర్తలను చిన్నచూపు చూస్తే టిడిపీ కూడా గత పార్టీల బాటే పడుతుంది అని ఆయన వ్యాఖ్యానించారు.



# మా..సి ఎ ఎవరు..!

**రాజకీయ నాయకుల ప్రమేయంతో సి.ఎ. నియామకం గందరగోళం..!**

**తాళ్లపూడి జూలై 25 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని ప్రక్కిలంక గ్రామానికి సంబంధించి విలేజ్ ఆర్గనైజేషన్ 2 ఎస్సీ ఏరియాలో పలు డ్వాక్రా గ్రూపులు ఉన్నాయని ప్రస్తుతానికి ఆ గ్రూపులకు సి. ఎ. ఎవరు అనేది తెలియక అయోమయ స్థితిలో ఉన్నామని డ్వాక్రా మహిళలు లబో దిబో మంటున్నారు. ఒకపక్క వెలుగు కార్యాలయ అధికారులు మహిళలకు చేయూతనిచ్చే విధంగా డ్వాక్రా సంఘాల ద్వారా రుణాలు తక్కువ వడ్డీకి మంజూరు చేస్తున్నప్పటికీ, సి ఏ. కొరత వల్ల లోన్లు అందడం లేదని, లోన్లు పెట్టుకుని ఇప్పటికి మూడు నెలలు కావస్తున్న నేటికీ లోన్లు మంజూరు కాలేదని డ్వాక్రా మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అది కాకుండా సి ఏల నియామకంపై రాజకీయ నాయకుల ఒత్తిడి కారణంగా ఎవరిని సీ ఏ గా నియమించాలో తెలియక అయోమయంలో పడ్డారని డ్వాక్రా సంఘాల మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




# మిథున్ రెడ్డి అక్రమ అరెస్టును ఖండించిన వైకాపా నేతలు

**అక్రమ అరెస్టులతో కూటమి ప్రభుత్వం ఆనందం పొందుతోంది..పెద్దిరెడ్డి కుటుంబాన్ని రాజకీయంగా ఎదుర్కోలేక తప్పుడు కేసులు**

**చౌడేపల్లి జులై 25 సూర్య న్యూస్ :** లిక్కర్ కేసు పూర్తిగా రాజకీయ కక్ష్యతో పెట్టిన కేసు మిథున్ రెడ్డి ని అరెస్ట్ చేస్తే ఆనందం పడతారో ఏమో కానీ...ఇది నిలబడే కేసు కాదు ఈ కేసు పూర్తిగా రాజకీయ కక్ష్యతో పెట్టిన కేసు కూటమి సర్కార్ పై మండిపడ్డ చౌడేపల్లి మండలాద్యక్షుడు నాగభూషణం రెడ్డి నిరసనా కార్యక్రమం లో మాట్లాడుతూ రాజంపేట ఎంపీ పివి మిథున్ రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేయాలని చూస్తున్నారు కూటమి కుట్రలో భాగంగానే మిథున్ రెడ్డిని ఇరికించాలని చూస్తున్నారు తప్పుడు కేసులతో వైఎస్ఆర్సిపి నాయకులపై కేసులు పెట్టి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఎలాగైనా నీరుగాడ్చాలని చూస్తున్న కూటమి ప్రభుత్వం ఇలాంటి తప్పుడు కేసులతో ఏ ఒక్కటి కి నాయకుడు భయపడే ప్రసక్తే ఉండదు ఇది కేవలం చంద్రబాబు నాయుడు లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం భాగంగా వైఎస్సార్ సీపీ నాయకుల పై తప్పుడు కేసులు పెట్టాలని చూస్తున్నారు. నిజానికి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎన్నో తప్పుడు కూటమి వాగ్దానాలు చేసి ఆ వాగ్దానాలను నిలబెట్టుకోలేక ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత రావడంతో,తప్పుడు కేసులు పెట్టడం మొదలుపెట్టారు కూటమి ప్రభుత్వం వచ్చి 14 నెలలు గడుస్తున్న ఇంతవరకు ఏ ఒక్క సంక్షేమ కార్యక్రమం పైన దృష్టి పెట్టకుండా కేవలం తప్పుడు కేసులతో వైఎస్ఆర్సిపి నాయకులను భయ భ్రాంతులకు గురిచేసి వైఎస్ఆర్సిపి పార్టీని నీరు కార్చి పబ్బం గడుపుకోవాలి చూస్తున్నది కూటమి ప్రభుత్వం నాయకుల పై తప్పుడు కేసులు బరాయిస్తున్నారు. పెద్దిరెడ్డి కుటుంబాన్ని రాజకీ యంగా ఎదురుకోలేక. చంద్రబాబునాయుడు తప్పుడు కేసు లు పెట్టడం ఇదే కాకుండా జగన్మోహన్ రెడ్డి ని జనాలలో తెలియనివ్వకుండా చేయాలని కుట్రపూరిత ఆలోచనలు ఎన్నో చేస్తున్నారు వీనిటికీ జనాలు తప్పకుండా బుద్ధి చెబుతారు. ఇప్పటికే ప్రభుత్వం నాయకులు ప్రజలు తినడానికి సిగ్గు కూటమిపడుతున్నారు ఇకనైనా బుద్ధి తెచ్చుకొని తప్పుడు కేసులు పెట్టడం మానేసి. ప్రజా సంక్షేమం వైపు అడుగులు వేయాలని హెచ్చరిస్తున్నాం లేదంటే భవిష్యత్తులో ఇంతకు రెట్టింపుగా కూటమి ప్రభుత్వ మీరు చేస్తున్న తప్పులకు భవిష్యత్తులో అనుభవించక తప్పదు. జగన్మోహన్ రెడ్డి ఒకటే చెబుతున్నారు ఎవరైతే త ప్పుడు కేసులు పెడుతున్నారో వారందరి పైన భవిష్యత్తులో చట్టపరంగా ఎదు ర్కొని తప్పుడు కేసులు పెట్టిన వారికి శిక్ష అనుభవించక తప్ప దని హెచ్చరి స్తున్నారు. అయినా కూడా లెక్కచేయకుండా తప్పుడు కేసులతోనే కాలయాపన చేస్తున్నారు. కూటమి నాయకులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు దామోదర్ రాజు, కళ్యాణ్ భరత్, రుక్మిణమ్మ,, మిద్దింటి శంకర్ నారాయణ, రెడ్డెప్ప రెడ్డి,పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మొక్కలు నాటడం సామాజిక బాధ్యత

**ఎస్.కే.పి ప్రభుత్వ కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమం**

**గుంతకల్లు జూలై 25 సూర్య న్యూస్ :** స్థానిక ఎస్.కే.పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల(స్వయం ప్రతిపత్తి )లో 100 మొక్కలను నాటడం జరిగింది. తపస్ ఫౌండేషన్ వారు దేశవ్యాప్తంగా రెండు లక్షల మొక్కలను నాటాలనే ధ్యేయంతో ప్రాజెక్ట్ అరణ్య పేరుతో ప్రారంభించారు. అందులో భాగంగా తపస్ ఫౌండేషన్ మరియు ఎస్.కె.పి. ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) గుంతకల్లు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్,అధ్యాపకులు,ఎన్.సి.సి. క్యాడెట్స్ మరియు విద్యార్థులందరూ పాల్గొని కళాశాలలో ఆవరణములో 100 మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.లక్ష్మయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రారంభించినటువంటి తపస్ ఫౌండేషన్ వారిని అభినందిస్తూ విద్యార్థులు అందరూ కూడా ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొని పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఒక మొక్కను నాటి కాపాడినట్లయితే మన పర్యావరణం మెరుగుపడి ఆరోగ్యకరమైన సమాజం నిర్మించబడుతుందని తెలిపారు. ముఖ్యంగా ఎన్.సి.సి. విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాలను గ్రామస్థాయిలో నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తపస్ ఫౌండేషన్ వారు చేపట్టిన ప్రాజెక్ట్ అరణ్య ఇన్చార్జి స్నేహదీప్ మాట్లాడుతూ ఎస్.కె.పి. ప్రభుత్వ డిగ్రీ కళాశాల(స్వయం ప్రతిపత్తి)లో ఈ కార్యక్రమం చేపట్టినందుకు మాకు చాలా సంతోషంగా ఉంది. అధ్యాపకులు, విద్యార్థులు అందరూ ప్రాజెక్టు అరణ్య కార్యక్రమంలో ఉత్సాహం పాల్గొని విజయవంతం చేసారు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎ. రవిశంకర్ శర్మ, ఎన్.సి.సి అధికారి లెఫ్ట్ నెంట్. సి. బాలకృష్ణ, కామర్స్ అధ్యాపకులు రాఘవేంద్ర ప్రసాద్,కెమిస్ట్రీ అధ్యాపకులు జాకీర్ హుస్సేన్ ఇతర అధ్యాపకులు శివప్రసాద్, అల్తాఫ్, హుస్సేనయ్య,ఎన్.సి.సి. క్యాడెట్స్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





## దళిత నాయకుల పై పెట్టిన...
# అక్రమ కేసులు ఎత్తి వేయాలి

**హిందూపురం జూలై 25సూర్య న్యూస్:** దళిత నాయకుల పై పెట్టిన కేసులు ఎత్తి వేయాలి అని స్థానిక అంబేద్కర్ సర్కిల్ లో ధర్నా నిర్వహించడం జరిగింది. స్థానిక పార్లమెంటు నియోజకవర్గంలోనీ పరిగి మండలం ఊటుకూరు గ్రామానికి చెందిన ఐ టి ఐ చదువుతున్న బి సి అఖిల్ అనే విద్యార్థి కళాశాల ముగించుకుని తిరిగి ఇంటికి వెళు తున్న సమయంలో శాసనకోట దగ్గర వెనుక నుండి అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ తన మీదకు దుకుకెళ్లడంతో విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందడం తో వారి కుటుంబ సభ్యులు దళిత నాయకులు జై భీం పార్టీ జిల్లా అధ్యక్షులు ఊటుకూరు నాగరాజు ,ఏం ఎస్ ఫ్ జిల్లా అధ్యక్షులు రవికుమార్, కే వి పి ఎస్ కిరణ్ ,ను తమకు న్యాయం చేయాలని కోరగా నిన్నటి రోజు హిందూపురం లోని పోస్టుమార్ట్ గది దగ్గర విద్యార్థి మృత దేహాన్ని పరిశీలించి తమ కుటుంబానికి న్యాయం జరగాలని అధికారులతో శాంతి యుతంగా చర్చిస్తుంటే అంతలోనే హిందూపురం వన్ టౌన్ సి ఐ రాజగోపాల్ నాయుడు మరియు వారి పోలీసు బృందం వచ్చి పోలీసుస్టేషన్ కు జీపులో తీసుకెళ్లి కేసునమోదు చేయడం తో ఏస్ సి ఎస్టీ జె ఏ సి,దళితసంఘాల ఆధ్వర్యంలో దళిత నాయకులపై పెట్టిన అక్రమ కేసును ఎత్తి వేయాలని హిందూపురం లోని స్థానిక అంబేద్కర్ కూడలిలో అంబేద్కర్ గారికి పూలమాలలు వేసి ప్లకార్డులతో నిరసన వ్యాక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏసీ ఎస్టీ జె ఏ సి రాష్ట్ర అద్యక్షులు సాకే హరి మాట్లాడుతూ అక్రమంగా ప్రభుత్వ అనుమతులు లేక కూటమి ప్రభుత్వం లో తెలుగుదేశం పార్టి కీలక నాయకుల ప్రమేయం తో ఇసుక తరలిస్తూ విద్యార్థిపై నిర్లక్షంగా,అతివేగంగా దూసుకెళ్లడం తో బాధిత కుటుంబానికి న్యాయం జరగాలని నిరసన తెలియపరిస్తే అక్రమ కేసులు పెడతారా అంటూ ప్రజా స్వామ్యంలో ప్రజాలకు అండగా ఉంటె కూటమి ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడుతుందా అంటూ అక్రమ కేసు ని వెంటనే ఎత్తివేయాలంటూ లేని పక్షాన బాధిత కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు అదేవిదంగా దళిత నాయకులపై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేసేంత వరకు దశల వారి ఉద్యమాలు చేపడుతమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏసీ ఎస్టీ జె ఏ సి రాష్ట్ర అదక్షులు సాకే హరి,దళిత సమైక్య జిల్లా అధ్యక్షులు నారాయణ,మాలమహానాడు జిల్లా అదేక్షులు శ్రీనివాసులు,మహిళా నాయకురాలు జ్యోతమ్మ,దళిత నాయకులు మూర్తి, నరసింహులు, శంకర, చంద్ర , మధు,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప జన్మదిన వేడుకలు

**పులివెందుల టౌన్ జూలై 25సూర్య న్యూస్ :** వైఎస్ఆర్సీపీ నేత పులివెందుల మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప జన్మదిన వేడుకలను శుక్రవారం వైఎస్ఆర్సీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి చిన్నప్పకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్సీపీ శ్రేణులు ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు రామ్ లక్ష్మణ్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, హఫీజ్, కౌన్సిలర్ కిషోర్, నూరుల్లా, రసూల్, రఫీ, పవన్, దేవేంద్ర, ఎల్లారెడ్డి, వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ఏపీఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులుగా పామూరు దీపక్ రెడ్డి

**రైల్వే కోడూరు జూలై 25 సూర్య న్యూస్:** ఏపీ ఎస్ ఎఫ్ రాష్ట్ర కమిటీ సమావేశంలో ఏపీ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఆకుల రాఘవేంద్ర ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా అధ్యక్షులుగా పామూరు దీపక్ రెడ్డి కి నియామకపత్రం అందజేసారు. ఈ సందర్బంగా పామూరు దీపక్ రెడ్డి ఏపీ ఎస్ ఎఫ్ రాష్ట్ర కమిటీ కి రాష్ట్ర అధ్యక్షులు ఆకుల రాఘవేంద్ర కి కృతజ్ఞ తలు పామూరు దీపక్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు తనకు ఇచ్చినటువంటి బాధ్యత ను సక్రమంగా నిర్వర్తించి స్టూడెంట్స్ స్టూడెంట్స్ హక్కుల సాధనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్ ఎఫ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




## అర్పణ కాలేజ్ విద్యార్థులకు...
# సైబర్ మోసాలపై అవగాహన సదస్సు

**చింతలపూడి జూలై 25 సూర్య న్యూస్ :** ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ జంగారెడ్డి గూడెం డీఎస్పీ యు రవిచంద్ర యొక్క ఆదేశాలపై ఈ రోజు చింతలపూడి అర్పణా కాలేజ్ విద్యార్థునీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చింతలపూడి ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ నిర్వహించినారు. చింతలపూడి అర్పణ కాలేజ్ విద్యార్థిని విద్యార్థలు విద్యా భారం, కుటుంబ ఒత్తిడులు మరియు సైబర్ మోసాల వల్ల మానసిక ఒత్తిడికి లోనవకుండా ఉండేందుకు చింతలపూడి పోలీస్ ఆధ్వర్యంలో అర్పణ కాలేజ్ విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి చింతలపూడి సీఐ క్రాంతి కుమార్, ఎస్ సతీష్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. వివిధ కీలక అంశాలపై వివరించారు. మానసిక ఒత్తిడి నివారణ:విద్యా భారంతో పాటు కుటుంబ ఒత్తిడులను అధిగమించేందుకు విద్యార్థులు సరైన సమయ పాలన, ధ్యానం, క్రీడలు వంటి మార్గాల ద్వారా మానసిక స్థైర్యాన్ని పొందవలసిన అవసరాన్ని వివరించారు. సైబర్ నేరాలపై అవగాహన సోషల్ మీడియా వేదికల వినియోగంలో జాగ్రత్తలు పాటించాలన్నా, అనామకంగా వచ్చే సందేశాలు, ఫ్రెండ్ రిక్వెస్టులు, మరియు డేటా పంచుకునే విషయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఆన్లైన్ లోన్లు, ఫేక్ జాబ్ ఆఫర్లు, పర్సనల్ ఫోటో మిస్‌యూజ్ వంటి ఘటనల గురించి హెచ్చరించారు. పోక్స్ చట్టంపై స్పష్టత పిల్లల రక్షణ కోసం ఏర్పాటు చేసిన ఫోక్స్ చట్టానికి సంబంధించిన నిబంధనలు, దాని ఉల్లంఘనకు సంబంధించి వచ్చే శిక్షలు, బాధితులు తీసుకోవాల్సిన చర్యలు గురించి వివరించారు. అంతేకాక, విద్యార్థులు ఏదైనా సమస్యను ఎదుర్కొంటున్నపుడు హెల్ప్‌లైన్ నంబర్లు లేదా స్థానిక పోలీస్ అధికారులను నేరుగా సంప్రదించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, చట్టము పట్ల గౌరవం, మరియు సురక్షిత జీవనశైలి పట్ల అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సందర్భంగా విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని, అనేక సందేహాలను ప్రశ్నల రూపంలో వివరించడంతో, పోలీసులు సమగ్రమైన సమాచారం అందజేశారు.






## నూతన కార్యవర్గానికి ఘన సన్మానం

**సి.బెళగల్ జులై 25 సూర్య న్యూస్ :** మండలంలోని ప్రాతమిక సహకార పరపతి



సంఘం నూతన కార్యవర్గానికి పిఏ సిఎస్ రవికుమార్, సింగిల్ విండో చైర్మన్ బోయ చిన్న తిమ్మప్పకు, డైరెక్టర్లు గుండ్రేవుల సయ్యద్ చిన్న బాబుకు, ముడుమాల పౌలుకు, సొసైటీ సభ్యులు ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## యూరియా కోసం బారులు తీరిన రైతులు

### ఆధార్ కార్డు ఇచ్చి నమోదు చేసుకుంటున్న రైతులు

**రుద్రవరం జూలై 25 సూర్య న్యూస్:** యూరియా కోసం కొంతసేపు పడిగాపులు ఆపై ఎదురుచూపులు అనంతరం బారులు తీరిన రైతుల కష్టాలు ఒకటి కాదు రెండు కాదు ఈ



దుస్థితి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. శుక్రవారం మండల కేంద్రంలోని ఒకటవ సచివాలయంలో వ్యవసాయ రైతులకు ప్రభుత్వం సరపర చేసిన యూరియా కేవలం 260 బస్తాలు మాత్రమే వచ్చింది. సమాచారం తెలుసుకున్న వందలాది మంది రైతులు వారి ఆధార్ కార్డులతో సచివాలయం దగ్గరికి వచ్చి వారి పేర్లను నమోదు చేసుకున్నారు. యూరియా సరఫరా తక్కువ రావడం రైతులు ఎక్కువ కావడంతో ఎలా పంపిణీ చేయాలో అధికారులకు దిక్కు తోచక కొంతసేపు అయోమయంలో పడాల్సిన దుస్థితి ఏర్పడింది. ఏమి చేయాలో తెలియక రేపు యూరియాను పంపిణీ చేస్తామని చెప్పడంతో కొంతమంది రైతులు నిరాశతో వెనుదిరిగారు. మరి కొంతసేపటికే అక్కడే ఉన్న కొంతమంది రైతులకు మాత్రమే అధికారులు ఒక్కొక్కరికి రెండు బస్తాల యూరియాను పంపిణీ చేశారు.

## బోయకొండ గంగమ్మను దర్శించుకున్న
# అడిషినల్ యస్పి

**చౌడేపల్లి జులై 25 సూర్య న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మను చిత్తూరు జిల్లా అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు (ఓ. యస్. డి) రాజశేఖర్ రాజు




దర్శించుకున్నారు.రాజశేఖర్ రాజు స్వస్థలం పుంగనూరు ప్రాంతం కావడం విశేషం, ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తాను చిన్నప్పుడు 1975 వ సంవత్సరం లో పుంగనూరు నుండి బోయకొండ కు ఎటువంటి రవాణా సౌకర్యం లేని సమయం లో అమ్మ వారిని దర్శించుకోవడానికి సైకిల్ తొక్కుకుంటూ వచ్చి దర్శనం చేసుకొనేవాడినని, అప్పట్లో కోనేటి స్నానం, క్రింది కోనేరు, పై కోనేరు, కోనేరు ముందుభాగంలో జంతుబలులు ఇచ్చేవారని, అప్పుడు చెట్లక్రిందనే వంటావార్పు చేసుకునే వారమని, గుంపులు గుంపులుగా వచ్చేవారమని తన చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకు తెచ్చుకున్నారు.ఈ సందర్బంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి మరియు ఉపకమీషనర్ ఆలయ సాంప్రదాయం ప్రకారం దర్శన భాగ్యం కల్పించారు. ఈయన వెంట చౌడేపల్లి యస్సై నాగేశ్వరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారు

### కేడీసీసీ బ్యాంకు చైర్మన్ డి.విష్ణువర్ధన్ రెడ్డి

**సి బెళగల్ జులై 25 సూర్య న్యూస్** మండలంలో సంగాల గ్రామంలో చింత మాను పల్లె ఎత్తిపోతల పథకాన్ని కేడిసిసి బ్యాంక్ చైర్మన్ డి విష్ణువర్ధన్ రెడ్డి మరియు కోడుమూరు





శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి పాల్గొని నీటిని దిగువకు విడుదల చేసారు. మొదటగా జల హారతి కార్యక్రమం చేసిన అనంతరం ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమం ద్వారా కొన్నివేల ఎకరాలకు సాగునీరు.. అందుతుందని దీంతో వివిధ గ్రామాల రైతులు ఎంతో సంతోషంతో ఉంటారు. గత ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి మేలు చేయ లేదని డి విష్ణువర్ధన్ రెడ్డి ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం టిడిపి మండల కన్వీనర్ ఎం చంద్రశేఖర్ సి.బెళగల్ సొసైటీ చైర్మన్ బి చిన్న తిమ్మప్ప, జడ్పిటిసి ఈరన్న గౌడ్, అమర్నాథ్ ధనుంజయ భీమన్న నాయకులు, చింతమానిపల్లె ప్రతాపరెడ్డి ,వెంకటేశు, బెళగల్ బి నల్లన్న ,మాజీ ఎంపీటీసీ రంగన్న , వివిధ గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# చిన్నతుంబలం సొసైటీ చైర్మన్‌గా కందనతి నరసప్ప

### రైతులకు అందుబాటులో ఉంటూ సొసైటీ నడిపించాలి : నియోజకవర్గ ఇంచార్జ్ ఎన్ రాఘవేందర్ రెడ్డి

**పెద్దకడబూర్ జూలై 25 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని చిన్న తుంబలం గ్రామ విశాల సహకార పరిమితి సొసైటీ చైర్మన్ కందనతి నరసప్ప శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. వారిచేత సీఈవో బాధ్యతలు తీసుకున్నట్టు సంతకాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రాలయం ఇన్చార్జ్ ఎన్ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి పాలనలో రైతుల అభివృద్ధికి కృషి చేస్తామని రైతులందరికీ అందుబాటులో ఉంటూ వారందరికీ సేవలందిస్తామని రాబోయే రోజుల్లో గ్రామాన్ని కూడా అభివృద్ధి కోసం ముందుకు తీసుకెళ్తానని సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్గా కంగనాతి నరసప్ప మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన స్థానిక ఇన్చార్జ్ ఎన్ రాఘవేందర్ రెడ్డి, మండల కన్వీనర్ బస్సులుదొడ్డి ఈరన్న మాపై నమ్మకంతో సొసైటీ చైర్మన్ నియమించిన ఇన్చార్జి రాఘవేందర్ రెడ్డి నమ్మకాన్ని వమ్మి చేయకుండా సొసైటీని మరింత అభివృద్ధి పథకంలో నడిపిస్తారని రైతులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తారని అన్నారు.రాష్ట్రాన్ని అన్ని రకాలుగా నాశనం చేసిన జగన్ రెడ్డికి ప్రతిపక్ష హోదా





కూడా ఇవ్వకుండా ప్రజలు తగిన బుద్ధి చెప్పారని ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధి సంక్షేమం సమాంతరంగా అందిస్తూ సూపర్ సెక్స్ పథకాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ అందించడం జరుగుతుందని అన్నారు.కందనతి నరసప్పకు కూటమి నాయకులు ధన్యవాదాలు తెలిపారు .ముందుగా సొసైటీ చైర్మన్ ఎన్నికైన కందనాతి నరసప్ప కు పలువురు కూటమి నాయకులు అలాగే గ్రామ నాయకులు పూలమాలు వేసి శాలవాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సోమిశెట్టి మూర్తి ,వీరేష్ ,నల్లమల్ల విజయ్ కుమార్, ఏసేపు, సిపిఎం తిక్కన్న, హనుమంతు, నరసింహులు ,చంద్ర కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు నాణ్యమైన భోజనం...
# అవసరం లేదంటే ఏజెన్సీ రద్దు

### సుపరిపాలనలో భాగంగా ఎమ్మెల్యే శక్తివంతమైన చర్య

**బుక్కపట్నం జూలై 25 సూర్య న్యూస్ :** పాముదుర్తి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత సరిగా లేదని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె






సింధూర రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో శుక్రవారం పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే, భోజన నాణ్యతను స్వయంగా పరిశీలించారు. కూరల్లో పప్పు నీళ్లలా ఉందని, నాణ్యత శూన్యంగా ఉందని తీవ్రంగా మండిపడ్డారు.ఇలాంటిది మీ ఇంట్లో పిల్లలకు పెడతారా? అంటూ మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులను ప్రశ్నించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిపై కూడా పర్యవేక్షణ లోపంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందకపోవడం బాధాకరం. అలాంటి ఏజెన్సీలకు ఇకపై అవకాశం ఉండదు. అవసరమైతే ఒప్పందాన్ని రద్దు చేస్తాం అని హెచ్చరించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మారాల పంచాయతీకి వచ్చిన ఎమ్మెల్యే సమీపంలోని పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యతపై ముందుగా వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో పర్యటన చేపట్టారు. పాఠశాలలో కొంతకాలంగా భోజనం సక్రమంగా లేదని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొనడంతో ఈ తనిఖీ చేపట్టారు.

## గండి ఉత్సవాలకు 10 మంది...
# సేవా కమిటీ సభ్యులు

**వేంపల్లె జూలై 25సూర్య న్యూస్:** రాయలసీమ లోనే ప్రసిద్ధి చెందిన గండిక్షేత్రంలో ఈ నెల 25 నుంచి ఆగస్టు 23 వరకు నిర్వహించే శ్రావణ మాస ఉత్సవాలకు సంబంధించి సేవా కమిటీ ని నియమించినట్లు విజయవాడ దేవాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ



చేశారు. కడపజిల్లా నుంచి 10 మంది సభ్యులను కమిటీ గా నియమించారు. కల్లూరు వెంకటస్వామి , వర్తి నిహారిక, కొట్టె నారాయణ రెడ్డి, గణపతి రెడ్డి, వెంకటశివ, రామస్వామి , రామచంద్రారెడ్డి, రామ తులసి, లక్ష్మి దేవి, నాగ మల్లయ్య లను నియమిస్తూ శుక్రవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. వీరి సేవలను వినియో గించుకోవాలని గండి ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య కు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు 10 మంది కమిటీ సభ్యులు శుక్రవారం గండిక్షేత్రం కు చేరుకుని గండి వీరాంజనేయ స్వామి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ , బీటెక్ రవి, గండి చైర్మన్ కావలి కృష్ణ తేజ, ఈవో వెంకటసుబ్బయ్య కు సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కమిటీ సభ్యులు కొట్టే నారాయణ రెడ్డి మాట్లాడుతూ గండిక్షేత్రం లొ నిర్వహించే శ్రావణ మాస ఉత్సవాలకు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగ కుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, భక్తులకు ఎల్ల వేళలా అందుబాటులో ఉండి గండి శ్రావణ మాస ఉత్సవాలు విజయవంతం చేసేందుకు సాయశక్తులా కృషి చేస్తామని తెలిపారు.

## కరువు సీమను హంద్రీనీవా జలాల ద్వారా...
# ససశ్యామలం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### సంక్షేమాన్ని గొప్పగా చెప్పడం లేదు.. బాధ్యతగా స్వీకరిస్తున్నాం

**పత్తికొండ డోన్ నియోజకవర్గాల రైతులకు నీళ్లు అందించడమే మా లక్ష్యం...ఆలం కొండ పంపింగ్ స్టేషన్ నుంచి హంద్రీనీవాకు జలాల నుండి 68 చెరువులకు నీళ్లు విడుదల**

**త్వరలోనే మిగతా చెరువులకు నీళ్లు అందించే కార్యక్రమం ఏర్పాటు చేస్తాం..పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాం కుమార్, డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి**

**క్రిష్ణగిరి జూలై 25 సూర్య న్యూస్ :** రాయలసీమకు నీళ్లిచ్చానన్న సంతృప్తి మాజీ డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి ఎప్పటికీ మరవలేనిదని అన్నారని కార్మిక శాఖ మంత్రి శ్రీ వాసంశెట్టి సుభాష్, పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్, డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి అన్నారు.చరిత్రలోనే ఇదొక శుభదినంగా అభివర్ణించారు.శుక్రవారం ఈ కార్యక్రమం పత్తికొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ నభి సాహెబ్, క్రిష్ణగిరి మండల అధ్యక్షుడు మర్రి శ్రీరాములు, కర్నూలు జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి ఎల్వి ప్రసాద్, మండల ఉపాధ్యక్షుడు దామోదర్ నాయుడు,మండల ప్రధాన కార్యదర్శి యు గురుస్వామి,మండల యువత అధ్యక్షుడు రఫీ సాహెబ్ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమం క్రిష్ణగిరి మండలం ఆలంకొండ గ్రామ పరిధిలోని పంపింగ్ స్టేషన్నుంచి 68 చెరువులకు శుక్రవారం వారు జలాలను విడుదల చేశారు.అనంతరం జలహారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీటి వినియోగదారులతో సమావేశమైన కార్మిక శాఖ మంత్రి శ్రీ వాసంశెట్టి సుభాష్, పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ శ్యాం కుమార్, డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి లు వారిని ఉద్దేశించి మాట్లాడారు.సీమ కరవు,కష్టాలు తెలిసిన మనసున్న మహారాజు మాజీ డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి ఈ హంద్రీనీవా కాలువ నుంచి చెరువులకు నీళ్లు మళ్లించాలని ఎంతో కృషి చేశారన్నారు.సీమలో జన వనరులు పొంగేలా మనం చేస్తున్న గొప్ప ప్రయత్నంలో మరో అడుగు ముందుకేశామని, సీమ దశను మార్చేది నీళ్లేనని స్పష్టం చేశారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'నాలుగుసార్లు సీఎం మై ఎన్నో కార్యక్రమాలు చేశారన్నారు. అనంతరం పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలోనే పుట్టి, పెరిగాను. పత్తికొండ నియోజకవర్గం







కరవు,కష్టాలు తెలిసిన వాణ్ని. ఆనాడు ఈ పత్తికొండ నియోజకవర్గం లో వేరుశెనగ పంట ఎండిపోతే రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చామన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఈ నియోజకవర్గంలో కరవువల్ల పశువులకు గడ్డి కూడా వేసుకోలేని పరిస్థితి నెలకొంటే.. వేరే ప్రాంతాల నుంచి గడ్డి తెచ్చి ఆ పశువులను కాపాడుకునే పరిస్థితి నెలకొందన్నారు. వైసిపి ప్రభుత్వంలో ఒకప్పుడు రాయలసీమ రాళ్లసీమగా, ఎడారిగా మారిపోతుందని గమనించి టిడిపి ప్రభుత్వానికి రైతులు పట్టం కట్టారన్నారు.సీమ చరిత్రను తిరగరాసిన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కరవు సీమ చరిత్రను తిరగరాశారని పునరుద్ఘాటించారు. అప్పట్లో కొందరు సీమకు నీరు రావన్నారని, మరికొందరు రాజకీయాలు చేశారని మండిపడ్డారు. ఈ హంద్రీనీవా కాలువకు గత వైసిపి ప్రభుత్వం ఐదేళ్లలో కనీసం రూ.2 వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదు. ఎవరు సీమకు మంచి చేశారో ప్రజలు అర్థం చేసుకోవాలి' అని ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ పేర్కొన్నారు.ఈ డ్రామాలు మనకు అవసరం లేదు అని ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్ గత వైసిపి ప్రభుత్వ వైఖరిని తూర్పారబట్టారు.ఈసారి వర్షాకాలం కంటే ముందే జలాశయాల్లో నీరుంది. రాబోయే రోజుల్లో సీమను రతనాలసీమగామారుస్తామనేధ్యైర్యమొచ్చిందన్నారు. ఇంకా మిగతా 9 చెరువులకు కూడా ఈ ప్రాజెక్టు నుండి త్వరలోనే నీళ్లు అందించే ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే శ్యామ్ కుమార్ హామీ ఇచ్చారు. అనంతరం బొంతిరోళ్ల సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి తిరిగి ఈ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో లక్కసారం లక్ష్మిరెడ్డి, ఎరుకల చెరువు శివ,బొమ్మిరెడ్డి పల్లె సుబ్బరాయుడు,జ్ఞానేశ్వర్ గౌడ్,బలరాం గౌడ్,వెల్దుర్తి మండల సింగల్ విండో చైర్మన్ బొమ్మన రమాకాంత్ రెడ్డి,కోయిలకొండ సొసైటీ చైర్మన్ చిట్యాల నక్క నాగరాజు, కర్లకుంట రామకృష్ణ,టీ గోగులపాడు రామాంజనేయులు, క్రిష్ణగిరి నరసింహయ్య,చంద్ర,ఎరుకల చెరువు జయన్న,ఆగాల వెంకటేష్,సి హెచ్ ఎర్రగుడి మాజీ సర్పంచ్ చిన్న మదిలేటిప్రకాష్ గౌడ్, శేఖర్ గౌడ్, పుల్లప్ప,బట్ట వెంకటేష్,కత్తి నగేష్,గుడెంపాడు వెంకటస్వామి,సుల్తాన్ ఆలం కొండ షేక్ మహమ్మద్ రఫీ,లక్ష్మీనారాయణ, సుంకన్న,బొంతి రొల్ల ఫీల్డ్ అసిస్టెంట్ షేక్ మహబూబ్ బాషా, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# భూ యజమానులకు... ప్రభుత్వ రుసుమును మాఫీ



**తాళ్ళపూడి జూలై 25 సూర్య న్యూస్ :** మండలంలో రీ సర్వే పూర్తి అయిన గ్రామాలలో జాయింట్ పట్ట దారులుగా నమోదు అయిన భూ యజమానులు తమ భూములను వ్యక్తిగతంగా విభజించుకునేందుకు 2025 డిసెంబర్ 31 వ తేదీ వరకు అవకాశం కల్పించబడిందని మండల తహసిల్దార్ లక్ష్మీ లావణ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రమంలో భూ విభజన కోసం సాధారణంగా వసూలు చేసే 500 ప్రభుత్వ రుసుమును పూర్తిగా మాఫీ చేయబడి నదిగా తెలిపారు. భూ యజమానులు కేవలం 50 రూపాయలు నామమాత్రపు దరఖాస్తు రుసుమును గ్రామ సచివాలయంలో చెల్లించి డిసెంబర్ 31 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవలసిందిగా సూచించారు. ఈ ప్రత్యేక అవకాశం ద్వారా జాయింట్ పట్టాదారులు తమ భూములను విడిగా నమోదు చేసుకుని అన్నదాత సుఖీభవ తల్లికి వందనం కమిటీ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అర్హతను పొందవచ్చని మండల తహశీల్దార్ తెలియజేశారు. ఇప్పటికే ఆ పథకాల అమలులో జాయింట్ పట్టాల వల్ల అర్హత రాని వ్యవసాయ దారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుంటే వారికి ప్రయోజనం జరుగుతుందని పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ పథకానికి ఇబ్బంది ఎదురవుతున్న రైతులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేస్తే వారికి తొలి ప్రాధాన్యతమిస్తూ పరిష్కరిస్తామని తెలియజేశారు.

## పదోన్నతి పొందిన ఎస్ఐలు ఎస్పీకి కృతజ్ఞతలు

**పుట్టపర్తి జూలై 25 సూర్య న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా పోలీస్ విభాగంలో పదోన్నతులు పొందిన పదిమంది ఎస్ఐలు, జిల్లా ఎస్పీ వి. రత్నను శుక్రవారం మర్యాదపూర్వకంగా




కలిసారు. 1990 బ్యాచ్‌కు చెందిన వీరు గతంలో జిల్లాలో ఏఎస్ఐలుగా విధులు నిర్వర్తిం చారు. వీరికి ఒకేసారి పదోన్నతులు రావడంతో జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా చొరవ చూపినం దుకే సాధ్యమైందని వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు అధికారుల రాష్ట్ర కమిటీ సభ్యులు సూర్యకుమార్, ఏఎస్ఐ షౌకత్ అలీతో కలిసి, పదోన్నతి పొందిన ఎస్ఐలు ఎస్పీ చాంబర్కి చేరుకుని పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విధి నిర్వహణలో గౌరవం, శాంతి, ప్రజల పట్ల మర్యాద ఉండాలి.ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా క్రమశిక్షణతో సేవలు అందించాలని సూచించారు.

# ప్రభుత్వ ఆదేశాల మేరకు ముందస్తు చర్యలు

ప్రక్కిలంక కార్యదర్శి ఆధ్వర్యంలో డ్రైనేజీలలో పూడుక తీత పనులు

**తాళ్ళపూడి జూలై 25 సూర్య న్యూస్ :** మండలం లో ప్రక్కిలంక సర్పంచ్ యాళ్ళ స్వప్న ఆదేశాల మేరకు వర్షాకాలం దృష్ట్యా ముందస్తు చర్యలలో భాగంగా డ్రైనేజీ లలో పూడిక తీసే పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శి




సందిరాజు మాట్లాడుతూ ప్రక్కిలంక పంచాయితీ పరిధిలో గల ప్రక్కిలంక గ్రామాలలో మరియు పైడిమెట్ట గ్రామాలలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా దోమలు ప్రబల కుండా చర్యలు తీసుకుంటున్నామని , డ్రైనేజ్ లలో మురుగునీరు నిల్వ ఉండకుండా పూడిక తీసే పనులను వేగవంతం చేయడం జరిగిందని ,మరియు పలుచోట్ల డ్రైనేజ్ వాల్స్ లను ఆనుకొని తుప్పలు పెరిగి ఉండడం వలన వాటిని తొలగించడం జరిగిందని తెలిపారు . ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి తో పాటు పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారని తెలియజేసారు.

# మండలంలో పార్టీ.. అభివృద్ధికి కృషి చేస్తా..!

వెనుకబడిన వారి అభివృద్ధిని కోరే నాయకుడు నరేంద్ర మోడీ

మండల నూతన అధ్యక్షుడు గోపాల్

**చిప్పగిరి జూలై 25 సూర్య న్యూస్:** మండలంలో బిజెపి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని మండల నూతన అధ్యక్షుడు గోపాల్ అన్నారు.ఏపీలో కమలం పార్టీ రోజురోజుకు



వ్యంఖుతుంటుం దని, చిప్పగిరి మం డలం బిజెపి నూ తన కన్వీనర్ (అధ్య క్షుడు)గోపాల్ శు క్రవారం చిప్పగిరి మండలంలో చిప్ప గిరి మండల అధ్య క్షులుగా ఎన్నికై నటువంటి ఏ.గో పాల్‌ను మండల లీడర్లు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో బిజెపి పుంజుకుంటుందన్నారు. తనను మండల అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు జిల్లా అధ్యక్షులు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో పరిపాలనను చూసి, ప్రతి ఒక్కరూ పార్టీ వైపు మొగ్గు చూస్తున్నారు అని అన్నారు. అదేవిధంగా ఏపీలో కమలం విస్తరించి విగ్రంభించి బడుగుల వైపు మొగ్గు చూపుతుందన్నారు. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ లో అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈనెల 29న పివిఎన్ మాధవ్ కర్నూలు జిల్లాకు వస్తున్నారని కనుక ఈ కార్యక్రమంలో చిప్పగిరి మండలం నుంచి భారీ ఎత్తున కార్యకర్తలు తరలి వెళ్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ లీడర్ ఎం.తిమ్మప్ప, కే.నారాయణస్వామి , మాజీ మండలాధ్యక్షుడు బి.వరధామయ్య , ఎన్ రంగస్వామి బి.రంగనాయకులు బైసాని కృష్ణమూర్తి, .సాగర్, టైలర్ రమేష్ పాల్గొన్నారు.

# విచ్చలవిడిగా కుక్కలు – భయబ్రాంతుల్లో స్కూల్ విద్యార్థులు..పట్టణ ప్రజలు

**వేంపల్లె జూలై 25సూర్య న్యూస్ :** పట్టణంలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. విద్యార్థులు బడికి వెళ్లాలన్నా దారిలో కుక్కలు ఎటువైపు నుంచి వచ్చి కరుస్తాయో నని భయపడిపోతున్నారు. వాహనదారులకు కూడా కుక్కల బెడద తప్పడం లేదు. రోడ్డు పైన వెళుతున్న స్కూటరిస్ట లను వెంబడిస్తుండటంతో అదుపు తప్పి కింద పడిన ఘటనలు చాలానే ఉన్నాయి. కుక్కలు కరవడం వల్ల వేంపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందేవారు ఎంతోమంది ఉన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఈ తంతు జరుగుతున్న పంచాయతీ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. ఉషాకిరణ్ హైస్కూల్, చైతన్య స్కూల్, ఆర్ ఎమ్ ఎస్ వీధి, తిరుమల థియేటర్, బిడాలమిట్ట, బజార్ , శ్రీరాం నగర్, పులివెందుల రోడ్డు, కడప రోడ్డు ఇలా ఒక వీధి అని కాకుండా పట్టణంలో ఎక్కడ చూసినా వందల సంఖ్యలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. చికెన్ సెంటర్ల వద్ద , మటన్ సెంటర్ల వద్ద కుక్కలు గుంపులు గుంపులుగా చేరి అక్కడ వేస్తూగా పడేసిన పచ్చి మాంసం తింటూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ఎవరైనా మాంసం కవర్ లో తీసుకుని వెళితే అతనిని వెంబడించి ఆ మాంసం




కవర్ ను లాక్కొని వెళుతున్నాయి. కుక్కలను అదిలించుదా మంటే ఎక్కడ మీద పడి కరుస్తాయోనని ప్రజలు భయపడిపోతున్నారు. వైయస్ మదినాపురం, పక్కీర్ పల్లిలో వీధి కుక్కలు భయబ్రాంతులకు గురి చేస్తున్నాయని, దీంతో బడి పిల్లలు , వృద్ధులు భయాందోళనకు గురవుతున్నారని వైకాపా యువజన విభాగం జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు పఠాన్ రహంతుల్లా ఖాన్ పేర్కొన్నారు. పిరమిడ్ నగర్ , ఉషాకిరణ్ హైస్కూల్ సమీపంలో కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతుండటంతో స్కూలుకు వెళ్లే పిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నారని 9 వ ఎంపీటీసీ భోజనపల్లె భారతి ఒక ప్రకటనలో తెలిపారు. బడి పిల్లలపై వీధి కుక్కలు దాడి చేసిన సంఘటనలు మనం పత్రికల్లో, టీవీల్లో, సోషల్ మీడియాలో చూస్తూనే ఉన్నాం. అటువంటి పరిస్థితి వేంపల్లి పట్టణంలో చోటు చేసుకోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. పంచాయతీ అధికారులు, సర్పంచ్ రాచినేని శ్రీనివాసు లు వెంటనే చర్యలు తీసుకొని కుక్కల బారి నుండి పట్టణ వాసులకు విముక్తి కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## క్రీడలు శారీరక..మానసిక ఆరోగ్యాన్ని కాపాడుతాయి

మాజీ మున్సిపల్ చైర్మన్ జె.వి అనిల్ కుమార్

**హిందూపురం జూలై 25 సూర్య న్యూస్ :** స్థానిక పట్టణంలో ఎంజిఎం క్రీడా మైదానంలో ఎం.హెచ్ జబీఉల్లా ఆధ్వర్యంలో శుక్రవారం క్రికెట్ టోర్నమెంట్ ను మునిసిపల్ చైర్మన్



డి.ఈ. రమేష్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ జెవి అనిల్ కుమార్ చేతుల మీదుగాక్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభిం చారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగ పడతాయని, క్రికెట్ ఆడటంలో జయాపజయాలు సాధారణమైన వని, క్రికెట్ గేమ్ స్పిరిట్ తో ఆడాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఫాజిల్, జబి, హనీఫ్, సాదిక్, అస్సర్, తలహా సమాజ సేవకుడు ఉమర్ ఫరూక్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితుడికి వాల్మీకి నరేంద్ర మరియు మిత్ర బృందం ఆర్థిక సాయం

**చిలమత్తూరు జూలై 25 సూర్య న్యూస్ :** గత ఐదు రోజుల క్రితం చిలమత్తూరు గ్రామానికి చెందిన నిఖిల్ అనే యువకునికి చిలమత్తూరు చెక్పోస్ట్ మధ్యలో యాక్సిడెంట్ జరిగిన విషయం తెలిసిందే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు దాదపు 18 లక్షల పైన బిల్లు కావడంతో కూలి పని చేసుకుని తల్లిని అక్కని పోషిస్తూ జీవనం సాగిస్తున్న తండ్రి లేని నిఖిల్ కు చిలమతూరు గ్రామ వాల్మీకి నరేంద్ర మిత్ర బృందం సోదరుల సహాయంతో



శుక్రవారం బెంగళూరులోని హోస్టల్ హాస్పిటల్ దగ్గరకు వెళ్లి,, 120,000,,,లక్ష ఇరవై వేల రూపాయలు నిఖిల్ వల్ల అక్క కి ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా కుటుంబికులు కృతజ్ఞతలు తెలిపారు, అదేవిధంగా వారు ఉన్న పరిస్థితుల్లో మరో కొంతమంది దాతలు సహకరించి పేద కుటుంబంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నిఖిల్ కుదాతలు ముందుకు వచ్చి మరికొంత సహాయం చేసి ప్రాణాలు కాపాడాలని వారు కోరారు.

## గంజాయి కలిగిన వ్యక్తిపై కేసు నమోదు

**ఆత్రేయపురం జూలై 25 సూర్య న్యూస్:** గంజాయి కలిగిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారంమండలం ర్యాలీ గ్రామ శివారులో ఒక వ్యక్తి గంజాయి కలిగి ఉన్నారని సమాచారం మేరకు పై ఉన్నత అధికారులు ఉత్తర్వులపై ఆత్రేయపురం ఎస్ఐ రాము సిబ్బంది. మండల డిప్యూటీ తాసిల్దార్ వారి సహకారంతో రైడ్ చేసి ర్యాలీ గ్రామ శివారులో సుమారు 470 గ్రాముల



గంజాయి కలిగి ఉన్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు, చేసామన్నారు అనంతరం ఎస్సై రాము దర్యాప్తు చేస్తున్నారని వారు తెలిపారు.

# వైష్ణవి దేవికి విశేష అలంకరణ

**చౌడేపల్లి జూలై 25 సూర్య న్యూస్ :** మండలం లోని పుదిపట్ల గ్రామంలో వెలసిన, ప్రముఖ పుణ్యక్షేత్రం, దక్షిణ భారత దేశంలోనే గల ఏకైక స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా ఉదయమే అమ్మవారికి విశేషంగా పంచామృత అభిషేకా లు ఆలయ అర్చకురాలు అమ్మవారిని రంగురంగుల పూలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు చౌడేపల్లి పుంగనూరు మదనపల్లి చుట్టుపక్కల



గ్రామ ప్రజలే కాకుండా ఇతర జిల్లాల నుండి, ఇటు తమిళ నాడు, అటు కర్ణాటక నుండి వచ్చి అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. గుంటూరు కి చెందిన శ్రీరామ్ ప్రసాద్ ధర్మపత్ని అన్నపూర్ణ ఉభయదారులు గా వ్యవహరించారు.

# పేదరిక నిర్మూలనకు పి-4 విధానం

సమాజ అభివృద్ధికి అందరూ భాగస్వాములు కావాలి...ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

**మంత్రాలయం జూలై 25 సూర్య న్యూస్ :** పేదరిక నిర్మూలనకు పి–4 విధానం %–% సమాజ అభివృద్ధికి అందరూ భాగస్వాములు కావాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



పేర్కొన్నారు. శుక్రవారం మంత్రాల యం మండల పరిషత్ కార్యాలయం నందు స్వర్ణాంధ్ర విజన్ 2047 ప్లాన్ లో భాగంగా పేదరిక నిర్మూలన పి 4 (ప్రభుత్వ – ప్రైవేట్ – ప్రజల – భాగస్వామ్యం) విధానంపై సమీక్ష సమావేశం నిర్వహిం చారు. సర్పంచు లు, ఎంపి టిసి, వార్డు మెంబర్స్, పరిశ్రమ ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ... సమాజంలోని పేద, నిరుపేద కుటుంబాలను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేయడం. ఇందుకోసం ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ రంగం మరియు ప్రజల



భాగస్వామ్యం అవసరమని తెలిపారు. సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్న 20 శాతం సంపన్నులు అట్టడుగున ఉన్న 10 శాతం నిరుపేద కుటుంబాలకు వ్యక్తిగతం, కుటుంబం, సంస్థ లేదా సామాజిక రూపంలో సహాయం చేయాలని సూచించారు. మంత్రాలయం నియోజకవర్గంలో మొత్తం 7,044 కుటుంబాలు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నాయని ఇప్పటికే 3,258 బంగారు కుటుంబాలు మరియు 581 మార్గదర్శకులను గుర్తించి పి4 విధానం కింద సమన్వయం చేస్తున్నామని తెలిపారు. పి4 విధానాన్ని విజయవంతం చేసి నియోజకవర్గ ఆర్థిక, సామాజిక అభివృద్ధి సాధించడం ముఖ్యమని, ఇది ముఖ్యమంత్రి దూరదృష్టి యొక్క ఆలోచన అని అన్నారు. సమాజంలో సహాయం చేసే మనసు ఉన్న చాలా మంది ఉన్నారని వారు ఈ యొక్క అవకాశాన్ని ఉపయోగించుకొని ఆర్థిక, సామాజిక , నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని అన్నారు.

# బోరున వర్షంలో సాగిన దొన్ను దొర... సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

**అరకు జూలై 25 సూర్య న్యూస్:** ఒకపక్క బోరును వర్షం కురుస్తున్నా ప్రజల కష్టాలు తెలుసుకోవాలని ప్రభుత్వం ప్రతి కుటుంబానికి చేసిన మేలుని వివరించాలని తపనతో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి. ఏ పి ఎస్ ఆర్ టి సి విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. తాజాగా హుకుంపేట మండలం రంగశీల పంచాయతీ సిమిలిగూడ గ్రామం శుక్రవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం చేసిన మంచిని వివరించారు. ప్రజలు వ్యక్తిగతంగా సామాజి కంగా ఎదుర్కొంటున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజలు దొన్ను దొర ని సాదరంగా ఆహ్వానించారు. ప్రతి ఇంట్లోనూ ఓ కుటుంబ పెద్దను చూసుకున్నట్టుగా వ్యవహరించారు. దొన్ను దొర కి ప్రతి కుటుంబంలోనూ ప్రభుత్వం నుంచి పొందిన లబ్ధిని తెలియజేస్తూ వారు ప్రస్తుతం ఎదుర్కొంటున్న కష్టాలను వివరించారు. ఈ సందర్భంగా దొన్ను దొర మాట్లాడుతూ వర్షంలో సైతం ప్రజలు చంద్రబాబు నాయుడు పాలన పట్ల ఎంత సానుకూల దృక్పథం ఉన్నారో ఈరోజు తనకు స్పష్టంగా



అర్థమైందన్నారు. ప్రతి ఒక్కరూ సంతోషం వ్యక్తం చేస్తున్న విషయం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇదివరకు ఎన్నడూ లేని విధంగా రహదారులు లేని పల్లెలకు కూడా కూటమి ప్రభుత్వం రోడ్లు వేస్తున్న విషయాన్ని ప్రత్యేకంగా ప్రత్యేకంగా ప్రజల ప్రస్తావిస్తున్నారని ఆయన తెలిపారు. తల్లికి వందనం పథకంలో ఏ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంత మందికి లబ్ధ చేకూరుతున్న విషయం మాత్రం చాలా స్పష్టంగా తెలియజేస్తున్నారన్నారు. అయితే కొన్నిచోట్ల సాంకేతిక సమస్యల కారణంగా కొందరికి లబ్ధి చేకూరిన విషయాన్ని కూడా తనకు తెలియజేస్తున్నారని తెలిపారు. ఎవరెవరికి తల్లికి వందనం కింద లబ్ధి చేకూర లేదో వారికి అవగాహన కల్పించి ప్రభుత్వానికి మళ్లీ ఎలా దరఖాస్తు చేసుకోవాలని విషయంపై తన బృందం తెలియచేస్తుందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఒకేసారి వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచుతూ సామాజిక పెన్షన్ల అందించడం పైన కూడా ప్రజలంతా సంతృప్తిగా ఉన్నారన్నారు. ప్రజలు ఏవైతే సమస్యలు తెలియజేస్తున్నారో అవి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి తన వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అరకు నియోజకవర్గ IT కోఆర్డినేటర్ పెట్టెలి బాలు, వంతల వెంకటరావు, కిల్లో నాగు, పెద్దలు వైస్ సర్పంచ్ పాంగి దాసుబాబు, పిసా అధ్యక్షులుతమన్న, వంతల అర్జున్, లైకోన్, పాంగి దొంబూ గ్రామస్తులు పాల్గొన్నారు.

సూర్య
శనివారం 26 జూలై, 2025

# చీప్ లిక్కర్‌తో ప్రజల ప్రాణాలతో చెలగాటం

**సీఎం సహాయ నిధి చెక్కుల వెనుక జగన్మోహన్ రెడ్డి పాలన మచ్చలు : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**రాజమహేంద్రవరం జూలై 25సూర్య న్యూస్:** వైసీపీ పాలనలో కల్తీ మద్యం వినియోగం వల్ల రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది ప్రాణాలు కోల్పోయారని, చీప్ లిక్కర్ వల్ల లివర్





వ్యాధుల ముప్పు పెరిగిందని, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎక్కువగా లివర్ బాధితులకే చెక్కులు ఇవ్వాల్సిన పరిస్థితి తలెత్తిందని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. ఆర్యాపురం టింబర్ మర్చెంట్స్ కల్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఆయన, “ఇప్పటి వరకు 172 మందికి రూ. 2.10 కోట్లు అందించాం. పెండింగ్‌లో ఉన్న 64 మందికి రూ. 2.55 కోట్ల విలువైన చెక్కులు మంజూరు చేయాల్సి ఉంది. అందులో చాలా మంది లివర్ వ్యాధి బాధితులే” అని వివరించారు.జగన్ ప్రభుత్వ హయాంలో జె బ్రాండ్లు, ఛీప్ లిక్కర్ వినియోగం వల్ల ప్రజల ఆరోగ్యం హరివిల్లు చూసిందని, ఇది తాను చెబుతున్న మాటలు కాదని రాజమండ్రి ప్రభుత్వాసుపత్రిలో నమోదైన అధికారిక గణాంకాలే గట్టిగా చెబుతున్నాయని పేర్కొన్నారు. 2020లో 8 మంది లివర్ ఇన్‌పేషెంట్లు అయితే, 2024లో ఈ సంఖ్య 345కి పెరిగిందని, అదే కాలంలో ఔట్‌పేషెంట్లు 1,300 నుంచి 4,600కి పెరిగిన విషయాన్ని ఎత్తి చూపారు. “30 ఏళ్లుగా తాగుతున్నవారికి కూడా లివర్ చెడలేదంటే, జగన్ ప్రభుత్వానికే ఇది పాపం” అంటూ విమర్శలు గుప్పించారు.దేశంలోనే అతిపెద్ద మద్యం స్కాం లిక్కర్ స్కాంలను జగన్ ప్రభుత్వం దాయించే ప్రయత్నం చేస్తోందని, కానీ ఇది దేశంలోనే అతిపెద్ద మద్యం స్కాంగా నిలిచిందని వాసు ధ్వజమెత్తారు.ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టై జైలులో ఉన్నా, అక్కడ అతనికి కల్పించిన సదుపాయాలు చూస్తే ఆయన పిక్నిక్‌కు వచ్చినట్లు అనిపిస్తోందన్నారు.జైల్లో అన్నీ వైట్ పేపర్లు ఎందుకు ఆత్మకథ రాయాలనుకుంటున్నాడేమో! ఇదే జైలు లో చంద్రబాబుకు దోమలకూడుతున్నాయని తెర అడిగినా ఇవ్వలేదు. ఇప్పుడు జగన్ ప్రభుత్వ ఎంపీలు శునకానందంగా వ్యవహరిస్తున్నారు” అని ఎద్దేవా చేశారు.మహిళల శాపం వల్లే 11 సీట్లు వైసీపీ పాలనలో మద్యం విక్రయాలు వృద్ధి చెందాయని, మహిళలు చేసిన శాపం వల్లే జగన్ 11 సీట్లకు పరిమితమయ్యారని పేర్కొన్నారు. అయినా ఇంకా జగన్‌కు బుద్ధిరాలేదని ఆయన విమర్శించారు.రాజమండ్రికి మచ్చ తగలొద్దు మిథున్ రెడ్డిపై సోషల్ మీడియాలో జరుగుతున్న ట్రోలింగ్ రాజమండ్రి పరువు తీయొచ్చునని, అయినాతానుఆయనగురించిమాట్లాడదలచుకోలేదని వాసు అన్నారు.సరఫరా కోసం రూ. కోటి 9 లక్షలతో గుంతల పూడికపనులువర్షాలకు పడి నగరంలోని రహదారులపై ఏర్పడిన 544 గుంతలను సీసీ, బీటీ రోడ్ల ద్వారా పూడ్చేందుకు రూ. కోటి 9 లక్షలు వెచ్చించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, కాశి నవీన్ కుమార్, బుడ్డిగ రాధా, నందివాడ దినేష్, కంటిపూడి రాజేంద్రప్రసాద్, మరుకుర్తి రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్లతో ఆర్డీవో...
# ఆర్.కృష్ణ నాయక్ సమావేశం

**డీలర్లు ప్రతి రోజు నిర్ణీత పంపిణీ జరగేలా చూడాలి**

**వృద్ధులు మరియు వికలాంగులకు ఇంటి వద్దకే రేషన్ సరుకులు**

**రాజమహేంద్రవరం జూలై 25సూర్య న్యూస్:** రేషన్ డీలర్లతో శుక్రవారం సాయంత్రం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో సమావేశం





నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్డీవో ఆర్. కృష్ణ నాయక్, జిల్లా సరఫరా అధికారి వి.పార్వతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఆర్. కృష్ణ నాయక్ మాట్లాడుతూ వృద్ధులు మరియు వికలాంగులకు ఇంటి వద్దకే రేషన్ సరుకులు అందజేయడాన్ని అత్యంత ప్రాధాన్యతతో తీసుకోవాలన్నారు. డీలర్లు ప్రతి రోజు నిర్ణీత సమయాల్లో హాజరై, క్రమబద్ధంగా పంపిణీ జరగేలా చూడాలి అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులు, దివ్యాంగులకి ఇంటి వద్దనే రేషన్ సరుకులు పంపిణీ చెయ్యాలని స్పష్టం చెయ్యడం జరిగిందని తెలిపారు. ప్రజల సంతృప్తి స్థాయి కి ప్రాధాన్యత ఇస్తూ సరుకుల పంపిణీ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఐ వి ఆర్ ఎస్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించనున్నట్లు ఆయన తెలియ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరా అధికారి వి. పార్వతి మాట్లాడుతూ.ప్రతి డీలర్ తప్పనిసరిగా ఉదయం 7:30 కల్లా లాగిన్ అవ్వాలని, రేషన్ షాపులు ఈ సమయాల్లో తెరిచి ఉంచాలన్నారు. ఉదయం8:00 నుంచి 12 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు షాప్ తెరిచి ఉంచాలన్నారు.రేషన్ పంపిణీ ప్రతి నెల 1వ తేది నుండి 15వ తేది లోపు పూర్తిగా జరగాలన్నారు. 65 సంవత్సరాలు నిండిన వృద్ధులకు మరియు దివ్యాంగులకి ప్రతి నెల 26వ తేదీ నుండి 30వ తేదీ లోపు ఇంటికి వెళ్లి రేషన్ సరుకులు అందజేయడం తప్పనిసరి. అన్ని డీలర్లు ఈ నిర్ణయాన్ని ఖచ్చితంగా అమలు చేయాలి అని అన్నారు.ఈ సమావేశంలో ఏ ఎస్ వో నాగమల్లేశ్వర రావు, ఇతర అధికారులు, రేషన్ షాప్ డీలర్ల లు పాల్గొన్నారు.

## నిర్మానుష్య ప్రాంతాలలో డ్రోన్ల ద్వారా
# నిఘా వేసిన శక్తి టీమ్స్

**జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాల మేరకు మహిళలపై నేరాలు, ఈవ్ టీజింగ్ లు జరుగకుండా ప్రత్యేక చర్యలు**

**అనంతపురం :** బుక్కరాయసముద్రం సి.ఐ పుల్లయ్య, మహిళా విభాగం సి.ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అనంతపురం శివారు ప్రాంతాలలో నేరాలకు చెక్ పెట్టిన శక్తి



టీమ్స్ మరియు ఆయా పోలీసులు అనంతపురం నగరంతో పాటు బుక్కరాయ సముద్రం, పరిసరాలలో ఈరోజు డ్రోన్లు ఎగుర వేశారు నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న శివారు ప్రాంతాలను, తోటలు, బహిరంగ ప్రదేశాలను, పార్కుల వద్ద ప్రాంతాలపై డ్రోన్స్ పంపి, నిఘా ఏర్పాటు చేపట్టారు

# ప్రజల మన్ననలను పొందేలా సేవలు అందించాలి

**- జనసేన పార్టీ దేవర మనోహర్**

**మీ ఆదరాభిమానాలను మరువలేను- వైస్ చైర్మన్ వినోద్ కుమార్**

**భవిష్యత్ మనదే -కన్వీనర్ దూది జస్వంత్ ...అభినందనలను వ్యక్తం చేసిన పార్టీ శ్రేణులు**


**చిన్నగొట్టిగల్లు జూలై 25 సూర్య న్యూస్:** చంద్రగిరి మార్కెట్ అభివృద్ధికి ప్రజల మన్ననలను పొందేలా సేవలందించాలని జనసేన పార్టీ చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జి దేవర మనోహర్ పేర్కొన్నారు. శుక్రవారం జనసేన పార్టీ కార్యాలయంలో ఇంచార్జ్ దేవర మనోహర్ పార్టీ శ్రేణులతో కలిసి చంద్రగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా నియమితులైన వినోద్ కుమార్ ను సన్మానించి అభినందిం చారు. ఈ సందర్భంగా దేవర మనోహర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోనికి తీసుకురావడానికి జనసేన పార్టీ శ్రేణులు చేసిన కృషి అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే పులువర్తి నాని గెలుపు కోసం వినోద్ కుమార్ అహర్నిషలుగా కృషి చేశారని తెలిపారు. గెలుపు కోసం కష్టపడిన ప్రతి జన సైనికునికి పార్టీ గౌరవ ప్రధమైన పదవులతో అలంకరిస్తుందన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినోద్ కుమార్ మాట్లాడుతూ కూటమి శ్రేణులు తనపై చూపెట్టిన ఆదరాభిమానాలను నేను ఎప్పటికి మరవలేనని స్పష్టం చేశారు. పార్టీ శ్రేణుల సహకా రంతో క్షేత్రస్థాయిలో జనసేన పార్టీ క్యాడర్ను మరింతగా బలోపేతం




చేస్తానన్నారు. తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన కూటమి శ్రేణులకు ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం జనసేన పార్టీ మండల కన్వీనర్ దూది జస్వంత్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో జనసేన పార్టీదే భవిష్యత్ అన్నారు. అందుకోసం పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు ముస్లిం మైనారిటీ బడుగు బలహీన వర్గాలు ఏకం కావాలన్నారు.బిసి లకు పదవులు ఇచ్చి గౌరవించడం కూటమి ప్రభుత్వం లోనే సాధ్యమన్నారు. తమ అమూల్యమైన సేవలు అందించి భవిష్యత్ లో మరిన్ని పదవులు పొందాలని వైస్ చైర్మన్ వినోద్ కుమార్‌ను ఆయన కోరుతూ అభినందించారు .జనసేన పార్టీ నాయకులు రూపేష్, లో శెట్టి రాజశేఖర్‌లు సంయుక్తంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలోనే బీసీలకు రాజ్యాధికారం సాధ్యమవుతుందన్నారు. ఎమ్మెల్యే పులివర్తి నాని,జె ఎస్ పి నియోజకవర్గం ఇంచార్జ్ దేవర మనోహర్ ల సంయుక్త ఆధ్వర్యంలో పార్టీ నాయకుల సమన్వయంతో మరింతగా బలోపేతం చేస్తామన్నారు.రాజ్యాధికారం దిశగా పయనించడానికి బీసీలు ఐక్యమత్యంతో కదలిరావాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం వారు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినోద్ కుమార్ ను ఘనంగా సన్మానించి తమ అభినందనలను తెలియజేశారు.

## పట్టణంలో ఇంటింటికి కొనసాగుతున్న...
# సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం

**దేవనకొండ జూలై 25 సూర్య న్యూస్:** పేదల అభ్యున్నతి, రాష్ట్ర అభివృద్ధికై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరంతరం పనిచేస్తున్నారని టిడిపి సీనియర్ నాయకంటి రాజశేఖర్



,మాజీ ఎంపిటిసి ఆకుల వీరేష్ అన్నారు.ఆలూరు ప్రోగ్రాం కోఆర్డినేటర్లు ఎంపీ బస్తిపాటి నాగరాజు, పూల నాగరాజు టిడిపి ఆలూరు ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ ఆదేశాల మేరకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజు మండల కేంద్రంలోని 254,258 బూత్లలో ఇంటింటికి తిరుగుతూ టీడీపీ నాయకులు ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు.ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాలనపై అవగాహన కల్పించారు.ప్రజలకు మేలు చేసే ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు మస్తాన్, కుక్కల తిమ్మయ్య, మండల మైనార్టీ అధ్యక్షులు నగిరిసుభాన్ భాష, పిండం చాంద్ భాషా అజీమ్, మోదీన్, మురళి, రాముడు, గంపరాజు తదితరుల పాల్గొన్నారు.

## గోదావరి నదిలో దూకి ఆత్మహత్యాయత్నం చేసిన మహిళను కాపాడిన
## కొవ్వూరు టౌన్ పోలీసులు సమయస్ఫూర్తితో
# స్పందించిన పోలీసుల ప్రశంసనీయ

**రాజమహేంద్రవరం /కొవ్వూరు జూలై 25 సూర్య న్యూస్:** తన కుటుంబ సమస్యల వల్ల మనస్థాపానికి గురైన ఓ యువతి గోదావరి నదిలోకి దూకి ప్రాణాలు తీసుకోవాలని చేసిన యత్నాన్ని తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు టౌన్ పోలీసులు సమయస్ఫూర్తితో స్పందించి



అడ్డుకున్నారు. దీంతో ఆమె ప్రాణాలు రక్షితమయ్యాయి.వివరాల్లోకి వెళ్తే, కొయ్యలగూడెం మండలానికి చెందిన సుమారు 30 ఏళ్ల మహిళ, గురువారం ఉదయం కుటుంబ సమస్యలతో తీవ్ర మనోవేదనకు లోనై, కొవ్వూరు రోడ్ కం రైల్వే వంతెనపైకి చేరుకుని గోదావరి నదిలోకి దూకేందుకు యత్నించింది. అ సమయంలో అటుగా ఆటోలో వెళ్తున్న శ్రీనివాస్ అనే వ్యక్తి ఆ దృశ్యాన్ని గమనించి వెంటనే 112 ఎమర్జెన్సీ నెంబర్‌కు సమాచారం అందించాడు.విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్, ఐపీఎస్ తక్షణమే స్పందించి కొవ్వూరు టౌన్ ఇన్‌స్పెక్టర్ పి. విశ్వంను చర్యలకు ఆదేశించారు. ఆ ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ %ఎజ%-1011 ఎం.వి.వి. సత్యనారాయణ సంఘటన స్థలానికి చేరుకుని సమయానికి మహిళను గుర్తించి, ఆత్మహత్య యత్నాన్ని అడ్డుకున్నారు.అనంతరం ఆమెను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఆమె బంధువులకు సమాచారం అందించి వారికిచ్చి పంపించారు. ఈ ఘటనపై స్పందించిన జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్, సమయోచితంగా స్పందించిన ఇన్‌స్పెక్టర్ పి. విశ్వం, హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ మరియు కంట్రోల్ రూమ్ సిబ్బందిని అభినందించారు.మహిళ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, “112కి కాల్ చేసిన వెంటనే పోలీసులు స్పందించి మా బంధువును రక్షించారు. ఇది మాకు కొత్త జీవితం ఇచ్చినట్లుగా ఉంది అని వారు భావోద్వేగంతో తెలిపారు.ఈ సందర్భంగా వారు ఎస్పీ కి, కొవ్వూరు పోలీసులకు, మరియు శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## నందికుంటలో ఘనంగా ముగిసిన...
# తితిదే ధార్మిక కార్యక్రమాలు

**ఆత్మకూరు జులై25సూర్య న్యూస్:** భాగవతం మనిషికి అమృతత్వాన్ని ప్రసాదించే ఒక అమృత భాండమని, జీవితాన్ని ఎలా ఆనందమయంగా మలుచుకోవాలో నేర్పుతుందని, సృష్టిలోని





అన్ని విషయాలు భాగవతం చదవడం వలన, వినడం వలన తెలుసుకోవచ్చునని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కొత్తపల్లి మండలం, నందికుంట గ్రామంలోని పురాతన నందీశ్వరాలయం నందు గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలానంతరం జరిగిన ధార్మిక సభలో వారు ప్రసంగించారు. గత మూడు రోజులపాటు ఇస్కాన్ ధర్మ ప్రచారకులు కీర్తి రాజదాసు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై చేసిన ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. అర్చకులు బాణాల లక్ష్మీనారాయణాచార్యులు మాతృమూర్తులందరితో గోపూజ, కుంకుమార్చన చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పైరెడ్డి నిత్యలక్ష్మి, నారాయణరెడ్డి, గ్రామ పెద్దలు టి.మధుసూదన రెడ్డి, స్థానిక భజన బృందం సభ్యులు నారాయణ, శివన్న, పుల్లయ్య, దత్తు శివన్న, మహేష్, ప్రవీణ్, హేమంత్ సాయి, బాణ రామిరెడ్డితో పాటు స్థానిక భక్తులు పాల్గొన్నారు. ప్రతిరోజు కార్యక్రమాల ప్రారంభానికి ముందుగా గ్రామంలో హరినామ సంకీర్తన నిర్వహించారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కో- ఆర్డినేటర్ ని సన్మానించిన వైసీపీ నేతలు

**నాయుడుపేట జూలై 25 సూర్య న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కో–ఆర్డినేటర్ గా నియమితులైన కారుమూరు వెంకట నాగేశ్వరరావు ని మొదటి సారిగా నెల్లూరు జిల్లా




వైసీపీ కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించి ఆత్మీయంగా సన్మానించిన మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ కిలివేటి సంజీవయ్య అనంతరం పార్టీ రీజినల్ కో–ఆర్డినేటర్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు తో కలిసి ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ సమన్వయకర్తలతో మాజీ మంత్రి, వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి నివాసానికి చేరుకొని గోవర్ధన్ రెడ్డి కుమార్తె కాకాణి పూజితమ్మ తో మాట్లాడారు.అనంతరం పార్టీ జిల్లా కార్యాలయానికి చేరుకుని నెల్లూరు జిల్లా జడ్పీ చైర్పర్సన్, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ సమన్వయకర్తలు, పార్టీ రాష్ట్ర మరియు జిల్లా నాయకులతో కలిసి విలేకరుల సమావేశ నిర్వహించిన పార్టీ రీజినల్ కో–ఆర్డినేటర్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు తో కలిసి పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సీపీ సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త కిలివేటి సంజీవయ్య మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య వెంట పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి , పార్టీ క్రిస్టియన్ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు భావన్, అనుదీప్ , వివేక్ మొదలియార్ తదితరులు ఉన్నారు.

# వైద్య వృత్తి పవిత్రమైనది : ప్రభుత్వ డాక్టర్ అప్రోజ్ జహాన్

**ఏపీ స్టేట్ బ్యూరో జూలై 25 సూర్య న్యూస్ :** వైద్య వృత్తి అంటేనే ఎంతో పవిత్రమైనదని,రోగులకు సేవ చేయడం అందరికీ దొరకదని మనలాంటి వైద్యులు వైద్య వృత్తిని ఎంతో పవిత్రంగా చూసుకుంటారని ప్రభుత్వ డాక్టర్ అప్రోజ్ జహన్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన చిప్పగిరి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఇక్కడి నుంచి ఆలూరు కు బదిలీపై వెళుతున్న ఏఎన్ఎం లు సువర్ణ, పద్మావతి, విజయలక్ష్మి, మరియు అటెండర్ వీరన్న లను సిహెచ్ఓ వెంకటేశ్వర్లు మరియు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది అంతా కూడా పూలమాల శాలవాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి కూడా బదిలీలు సర్వసాధారణమన్నారు. మనం నిర్వర్తించే విధులలో పారదర్శకత ఉండాలన్నారు.



అప్పుడే ప్రజలలో సమాజంలో మంచి పేరు వస్తుందన్నారు. వైద్య వృత్తి అంటేనే పవిత్రమైనదని, మన సేవలు ప్రతి ఒక్కరికి ఉపయోగపడతా యన్నారు. వైద్య వృత్తిలో ఉన్నప్పుడు మనకు ఇంటి సమస్యలు కూడా మరిచిపోయి వచ్చిన రోగులకు వైద్య సేవలు అందిస్తామన్నారు. బదిలీపై వెళుతున్న ఏఎన్ఎంలు మాట్లాడుతూ మాకు ఇక్కడ నుంచి వెళ్ళిపోతున్నందున కొద్దిగా బాధగా ఉన్న బదిలీలు తప్పవని సర్దుకుంటున్నా మన్నారు. మాకు ఇక్కడ సహకరించిన వారందరికీ కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ పర్వతమ్మ, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.